వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 68 విశాఖపట్నం, 18 డిసెంబరు 2022 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

## ఏయూను సందర్శించిన ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రగతిని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు ఎన్.ఆర్ నారాయణ మూర్తి ప్రత్యక్షంగా దర్శించారు. ఏయూ పూర్వవిద్యార్థుల వార్షిక సమావేశానికి హాజరైన ఆయన ఉదయం ఏయూలో కొద్దిసేపు సుడిగాలి పర్యటన చేసారు. ఉదయం ఏయూ పరిపాలనా భవనం వద్దకు చేరుకున్న నారాయణ మూర్తిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సాదరంగా స్వాగతించారు. నారాయణ మూర్తిని ఏయూ పూర్వవిద్యార్థి, జిఎంఆర్ సంస్థల చైర్మన్ జి.ఎం రావు స్వయంగా తీసుకువచ్చారు. అక్కడ వర్సిటీ వ్యవస్థాపక ఉపకులపతి కట్టమంచి రామలింగారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి వర్సిటీ వ్యవస్థాపన,విశిష్టతలను తెలుసుకున్నారు. అనంతరం ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా ఏర్పాటైన ఆ-హబ్ ఇంక్యుబేషన్ సెంటర్‌ను సందర్శించారు. ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు, అంకుర పరిశ్రమలను ప్రోత్సహిస్తున్న విధానం, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలను ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు వివరించారు. అనంతరం ఏయూ-నాస్కామ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను పరిశీలించారు.

విద్యార్థులకు స్ఫూర్తిని నింపేలా డ్రీమ్ వాల్....

కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డ్రీమ్ వాల్‌ను ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు ఎన్.ఆర్ నారాయణ మూర్తి ప్రారంభించారు. ప్రపంచదేశాలలో ప్రముఖ సంస్థలను స్థాపించిన, నడిపిస్తున్న మహోన్నత వ్యక్తులు ఫోటోలతో దీనిని ఏర్పాటు చేసారు. గోడ మధ్యలో ఒక అద్దం ఏర్పాటు చేసారు. విద్యార్థులు రెండు మెట్లు ఎక్కితే అద్దంలో వారి ఫోటో కనిపించే విధంగా దీనిని ఏర్పాటు చేసారు. ప్రపంచంలో (మిగతా 2లో)

## విద్యపై ఖర్చు భవిష్యత్తుకు పెట్టుబడి



విజయనగరం: విద్యకోసం ప్రభుత్వం చేసే ఖర్చు, రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు పెట్టుబడి లాంటిదని, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. అందువల్లే విద్యకోసం ఎన్ని వందల కోట్లు ఖర్చు చేయడానికైనా, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి సిద్దంగా ఉన్నారని స్పష్టం చేశారు. స్థానిక జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయంలో రూ.11కోట్లతో నిర్మించనున్న పరీక్షా కేంద్రానికి, రూ.8కోట్లతో నిర్మించనున్న సమావేశ మందిరానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు సంబధించిన బ్రోచర్లను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి బొత్స మాట్లాడుతూ, విద్య, వైద్యం, వ్యవసాయానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇప్పటికే వేలాది కోట్ల రూపాయలను విద్యకోసం వెచ్చించడం జరిగిందని, ఇది మానవ వనరులకోసం పెట్టిన పెట్టుబడి అని చెప్పారు. ప్రాధమిక విద్యతోపాటు, ఉన్నత విద్యకు కూడా సమాన ప్రాధాన్యత కల్పించామన్నారు. మన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేవిధంగా అత్యున్నత శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. చదువు పూర్తి కాగానే ఉపాధి కల్పించే కోర్సులకు, నైపుణ్య శిక్షణకు (మిగతా 2లో)

## సాగర తీరాన వైజాగ్ ఆటో ఎక్స్ పో ప్రారంభం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ సాగర తీరాన ఆటో ఎక్స్ పో ఘనంగా ప్రారంభమైంది. శనివారం ఉదయం విశాఖ పోర్టు అథారిటీ చైర్మన్ కే.రామ్మోహన రావు, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి లు సంయుక్తంగా ఈ ఆటో ఎక్స్ పో ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోర్ట్ చైర్మన్ రామ్మోహనరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది సంవత్సరాంతపు సేల్స్ లో భాగంగా ప్రత్యేక ఆఫర్లతో కొనుగోలుదారులకు డిస్కౌంట్ ఆఫర్ లు ఇస్తూ ఆటోమొబైల్ రంగంలో అన్ని బ్రాండ్ల కార్లు బైకులు కంపెనీలు ముందుకు రావడం కొనుగోలుదారులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. సుమారు 20 కంపెనీలు తమ తమ కొత్త ఉత్పత్తులను ఈ ప్రదర్శనలో ఉంచి అమ్మకాలు జరుపుతుండడం వాహన కొనుగోలుదారులకు మంచి అవకాశం అని అన్నారు. అనంతరం నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ ముంబై, ఢిల్లీ, బెంగళూరు ,చెన్నై ,కలకత్తా వంటి మహానగరాల్లో జరిగే ఈ ఆటో ఎక్స్ పో లు విశాఖలో కూడా జరగడం అభినందనీయం అన్నారు. రేస్ ఎంటర్టైన్మెంట్స్ ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీ గడిచిన 10 ఏళ్లుగా ఈ తరహా ఈవెంట్లను నిర్వహిస్తున్నారని చెప్పారు. శని, ఆదివారాల్లో సాగర్ తీరానికి వచ్చే వేలాదిమంది ప్రజలు ఈ ఎక్స్ పో సందర్శించడం ద్వారా మంచి మంచి ఆఫర్లను సొంతం చేసుకోవచ్చన్నారు. తమ సొంత కారు కలను నెరవేర్చుకునేందుకు వీలుగా ఒకే చోట బ్రాండ్ల కార్లను లేటెస్ట్ మోడల్స్ ఇందులో ఉంచడం ఎంతో ఉపకరిస్తుందన్నారు. కార్యక్రమంలో నెరెడ్ కో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ నగేష్ ,ఏపి టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కే. విజయ్ మోహన్,సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు,వైజాగ్ జర్నలిస్ట్ ల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు ,రేస్ ఎంటర్టైన్మెంట్స్ ఈవెంట్ మేనేజర్ దాడి రవికుమార్ ఆయా ఆటోమొబైల్ కంపెనీల డీలర్లు, సీఈవోలు, జిఎంలు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ శారదకు ఘన నివాళి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ జిల్లా శ్రామిక మహిళ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ డి.శారద 18వ, వర్ధంతి సభ జగదాంబ వద్ద గల సిఐటియు ఆఫీసులో శ్రామిక మహిళా సమన్వయ కమిటీ( సీఐటియు), ఐద్వా ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా శారద చిత్రపటానికి సీఐటీయూ సీనియర్ నాయకులు జి.యస్.చలపతి గారు, పోలేశ్వరవు గారు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సభ కు ఐద్వా జిల్లా అధ్యక్షులు బి. పద్మ అధ్యక్షత వహించారు. శ్రామిక మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల మీద శారద గారు ఎనలేని కృషి చేశారు. అంగన్వాడీ, ఐద్వా ఏర్పాటు చేయడంలో శారద గారి పాత్ర చాలా కీలకమైనది. ఆదర్శ కుటుంబంలో పుట్టి ఆఖరి శ్వాస వరకు ఆదర్శవంతమైన కమ్యూనిస్టుగా బతికిన ధన్యజీవి కామ్రేడ్ డి శారద. సిపిఎం పార్టీ కోసం కామ్రేడ్ డివి సుబ్బారావు గారు కామ్రేడ్ బిక్షావతి గారు దంపతుల కుమార్తె ఆమె. ఏనాడు హడావిడి లేకుండా జీవితాంతం పనిచేసిన కార్యకర్త శారద. ఎస్ఎఫ్ఐ, సిఐటియు, మహిళా సంఘం అభివృద్ధి కావడానికి అహర్నిశలు శ్రమించారు. ఈ మూడు రంగాలకు విశాఖలో వారధి ఆమె. భర్త కామ్రేడ్ సిహెచ్ నర్సింగరావు గారితో ఎన్నో నిర్బంధాలు కష్టాలు ఎదుర్కొన్నారు. శ్రామిక మహిళలను సంఘటితం చేయటంలో, వారి హక్కులపై పోరాడటంలో అవిరళమైన కృషి చేశారు. విశాఖ డైరీలో సాగుతున్న అక్రమాలను, ఏక స్వామ్య పెత్తనాన్ని వ్యతిరేకిస్తూ ధీరోదాత్తంగా పోరాడారు. ఆమెది అరుదైన వ్యక్తిత్వం.చెరగని చిరునవ్వు, ఆప్యాయమైన పలకరింపు ఆమెకు నిత్యాభరణాలు. కార్యకర్తలను ఉత్సాహపరచడం, పార్టీని కుటుంబంగా భావించటం, నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం పరితపించడం ఆమె లక్షణాలు.అటువంటి శారద 2004 డిసెంబర్ 17 ఊర్వశి జంక్షన్ లో రోడ్డు ప్రమాదం లో మరణించారు. ఆ కామ్రేడ్ మరణం సిపిఎం పార్టీ కి, ప్రజా సంఘాలకు తీరని లోటని వక్తలు తెలియ జేశారు.

ఈ సందర్భంగా ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే 33 మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యక్తగా విచ్చేసిన డాక్టర్ కె. పద్మ మాట్లాడుతూ ఇంటా బయటా నిర్ణయాధికారాలలో మహిళల స్థానం మారకుండా సమాజాభివృద్ధి జరగదని చరిత్ర చెబుతుంది. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని గొప్పలు చెప్పుకునే మన దేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లు దశాబ్దాలుగా తెర మరుగున పడింది. సగ భాగంగా ఉన్న మహిళలకు 1/3 వంతు రిజర్వేషన్ కల్పించాలని మహిళా సంఘాల సుదీర్ఘకాలంగా ఉద్యమాలు నిర్వహిస్తున్నాయి. 1996 వ సంవత్సరంలో లోక్ సభలో బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు చరిత్ర లో ఎన్నడూ లేని విధంగా రభస జరిగింది. వామపక్షాలు మినహా రిజర్వేషన్ బిల్లుపై రాజకీయ పార్టీలకు చిత్త శుద్ధి లేదని అన్నారు.

బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఏడున్నర సంవత్సరాలలో మహిళా బిల్లు ప్రస్తావనే లేదు. మహిళా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టం చేస్తామని ఎన్నికల ప్రణాళికలలో అన్ని రాజకీయ పార్టీలు వాగ్దానం చేస్తున్నాయి. ఓట్ల కోసం రాజకీయ సభల కోసం మహిళలను ఉపయోగించుకుం టున్నారు. పార్టీలో పదవులు ఎన్నికల్లో సీట్లు ఇవ్వటంలో మొండి చేసి చూపిస్తున్నాయి. రాజ్యసభలో ఆమోదం పొందిన మహిళా బిల్లు గత 12 ఏళ్లుగా పార్లమెంట్ గోడలకు వేలాడుతుంది. మహిళలు సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఓటు హక్కు సాధించుకున్నారు 62 నుంచి 2014 వరకు పాలనలో మహిళా ఓట్ల శాతం పెరుగుతూ వచ్చింది పాలల్లో మహిళలు భాగస్వామ్యం కొరకు జరిగిన ఉద్యమాల ఫలితంగా 73 74 రాజ్యాంగ సవరణ ద్వారా వచ్చిన రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో మహిళలు 14 లక్షల మంది పాలన సాగిస్తున్నారు. భారత రాజ్యాంగంప్రకారం చట్టం ముందు అందరూ సమానులే. కుల,మత,లింగ,ప్రాంతాల పేరుతో వివక్షత ఉండకూడదనిచెప్తుంది.మహిళా సాధికారత కనుచూపు మేరలో కనిపించడం లేదు. ప్రస్తుత లోక్ సభలో 14.94%, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 8.2%,హిమాచల్ ప్రదేశ్ లో ఒకే ఒక మహిళ గెలుపొందింది. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు అయితే 181 స్థానాల్లో మహిళలు గెలుపు పొందుతారు.

మహిళా బిల్లుపై జరుగుతున్న చర్చల ప్రక్రియ మహిళల సమానత్వానికి మహిళా అభివృద్ధికి ఆటంకాలుగా ఉన్న ఫ్యూచర్ సంస్కృతికి అర్థం పడుతున్నది నిర్ణయాధికారాల్లో సమాన భాగస్వామ్యం కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం. పార్లమెంట్లో పూర్తి మెజారిటీ ఉన్న బిజెపి మహిళా బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదానికి పెట్టి చట్టం చేయాలని శ్రామిక మహిళా సమన్వయ కమిటీ (సిఐటియు) ఐద్వా డిమాండ్ చేస్తున్నాయి. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి RKSV కుమార్,శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కామేశ్వరి, ఐద్వా సహాయ కార్యదర్శి Dr. జి. ప్రియాంక,డి.శారద ,మహిళా ఉచిత న్యాయ సలహా కేంద్రం కన్వీనర్ కె. అనురాధ, సిపిఎం మాజీ కార్పోరేటర్ బొట్టా. ఈశ్వరమ్మ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఐద్వా నాయకులు కె. మణి, కుమారి, రంగమ్మ, పుష్ప, భారతి ,వి.ప్రభావతి, సీఐటీయూ నాయకులు బి. జగన్, వి. కృష్ణారావు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ
వధూవరుల వివాహ పరిచయ వేదిక
తేదీ:25డిసెంబర్ 2022
ఉదయం 10గంటల నుండి.
వేదిక: శ్రీ కామాక్షి పీఠం, కృష్ణా రావు వీధి
కూచిమంచి వారి అగ్రహారం
అమలాపురం, కోనసీమ జిల్లా.
అన్ని వయసుల వారికి తగిన
సుమారు 500మంది వధూవరుల వివరములు కలవు.
ఒక సారి రిజిస్ట్రేషన్ చేయండి
వివాహం కుదిరేవరకు సేవలు పొందండి.
ఆరేళ్ళలో 1200 పైగా వివాహాలు జరిగిన
విజయవంతమైన వివాహ వేదిక
జనహిత మ్యాట్రిమోనీ, విశాఖపట్నం.
ఫోన్లు: అమలాపురం: 85558 06336 హరి.
విశాఖపట్నం: 9393949345,
కాకినాడ: 99494 13661 కె.బి.రామారావు &
7013118088.ఆర్.వి.టి. సత్యనారాయణ
వైజాగ్ ఆఫీస్: 7382962196
8054841293 కె.వి.శర్మ

(మొదటి పేజీ తరువాయిలు)

### ఏయూ ప్రగతిని ప్రత్యక్షంగా వీక్షించిన ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి

ప్రముఖ వ్యక్తుల సరసన ఏయూ విద్యార్థి ఫొటో వచ్చే విధంగా ప్రత్యేకంగా దీని నిర్మాణం జరిగింది. విద్యార్థులు భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని, సిఈఓలుగా ఎదగాలనే స్ఫూర్తిని నింపే దిశగా ఈ డ్రీమ్ వాల్ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎస్.ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ ఏయూలో చదువుకున్న అంతర్జాతీయ ప్రమాణాలతో విమానాశ్రమాలు నిర్మించిన జిఎంఆర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఖర్చును నియంత్రించడం, చేసే పనిలో వేగాన్ని పెంచడం, నాణ్యతను నిలుపుకుంటూ సాగడం ఎంతో అవసరమన్నారు. క్రమశిక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిఎంఆర్ గ్రూప్ చైర్మన్ జి.ఎం రావు మాట్లాడుతూ విజయానికి విద్య దోహదపడుతుందన్నారు. విలువలను కాపాడుకుంటూ, ఎవ్వరితోనూ పోల్చుకోకుండా, మీ కంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకోవాలని సూచించారు.

అనంతరం రూ 45 లక్షల వ్యయంతో నూతనంగా ఆధునీకరించిన ఇంజనీరింగ్ కళాశాల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆడిటోరియంను, జియో ఇంజనీరింగ్ విభాగంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన జియోఫోటోగ్రామెట్రీ ప్రయోగశాలను ప్రారంభించారు. విద్యార్థులకు నైపుణ్యాలతో సుసంపన్నంచేస్తూ ఏర్పాటైన సీమెన్స్ నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని నారాయణ మూర్తి సందర్శించి, ఇక్కడ విద్యార్థులకు అందిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను తెలుసుకున్నారు.

**అపూర్వ స్వాగతం పలికిన విద్యార్థులు....**

ఇంజనీరింగ్ కళాశాలకు విచ్చేసిన నారాయణ మూర్తికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.రహదారికి ఇరువైపులా నిలచిని స్వాగతించారు. ఏయూ కంప్యూటర్ సైన్స్ విభాగం వద్ద ఏర్పాటు చేసిన డ్రీమ్‌వాల్‌ను ప్రారంభించడానికి విచ్చేసిన నారాయణ మూర్తికి వేలాది మంది విద్యార్థులు స్వాగతం పలికారు. అంతర్జాతీయ స్థాయిలో ఇన్ఫోసిస్ సంస్థను తీర్చిదిద్దిన నారాయణ మూర్తి తమ విశ్వవిద్యాలయానికి రావడం పట్ల అమితమైన ఆనందాన్ని, సంతోషాన్ని విద్యార్థులు వ్యక్తం చేశారు.

ఫార్మశీ కళాశాల పరిధిలోని పూర్వవిద్యార్థి కృపాకర్ పాల్ తన సొంత నిధులతో నిర్మించి ఇచ్చిన ఫార్మశీ కళాశాల భవనం,అమెరికన్ కార్నర్ సందర్శించి, ఏయూ పూర్వవిద్యార్థుల కార్యాలయానికి చేరుకున్నారు. కొద్దిసేపు అక్కడే అధికారులతో మాట్లాడారు.

కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, పూర్వవిద్యార్థుల సంఘం అద్యక్షులు ఆచార్య బీల సత్యనారాయణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, పూర్వవిద్యార్థుల సంఘం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యపై ఖర్చు భవిష్యత్తుకు పెట్టుబడి

అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం నైపుణ్యం గల మానవ వనరులకోసం ఎన్నో దేశాలు మన రాష్ట్రానికి వస్తున్నాయని చెప్పారు. సుమారు 30వేల మంది నర్సులు కావాలని, జర్మనీకి చెందిన ఒక సంస్థ ఇటీవలే రాష్ట్రానికి వచ్చిందన్నారు. దాదాపు 89వేల మందికి మైక్రోసాఫ్ట్ శిక్షణ ఇచ్చి, సాఫ్ట్ వేర్ నిపుణులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. 26వేల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు సింగపూర్‌కు చెందిన కంపెనీతో ఒప్పందం జరిగిందని చెప్పారు.

ఏ విద్యార్థికైనా అంకితభావం, చిత్తశుద్ధి ఉంటే ఉన్నత స్థానాన్ని సాధించవచ్చని చెప్పారు. ప్రభుత్వం ఎన్నో అవకాశాలను కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో సుమారు 105 ఎకరాల్లో జిల్లాలో జెఎన్‌టియు విద్యాసంస్థను స్థాపించడం జరిగిందన్నారు. ఆయన తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి హాయాంలో ఇది విశ్వవిద్యాలయంగా ఆవిర్భవించడం ఎంతో సంతోషదాయకమని పేర్కొన్నారు. జెఎన్‌టియును అభివృద్ధి చేయడం ఒక బాధ్యతగా భావించి, తన కర్తవ్యాన్ని నిర్వహించానని చెప్పారు. కురుపాంలో రూ.150 కోట్లతో నిర్మిస్తున్న గిరిజన ఇంజనీరింగ్ కళాశాలలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి తరగతులు ప్రారంభమవుతాయని చెప్పారు. దీనిలో గిరిజనులకు కొంత కోటా కేటాయించేందుకు తనవంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతీ విద్యార్థీ, ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, దానిని సాధించేందుకు కృషి చేయాలని మంత్రి కోరారు.

విజయనగరం పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ, విద్యకు, కళలకు ఎంతో పేరుపొందిన విజయనగరంలో ఏర్పాటు చేసిన జెఎన్‌టియు విశ్వవిద్యాలయం కూడా, దేశంలోనే గొప్ప విద్యాసంస్థగా గుర్తింపు పొందుతుందని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకం ద్వారా, సామాన్య కుటుంబాలకు చెందిన వేలాదిమంది విద్యార్థులు డాక్టర్, ఇంజనీరింగ్ చదువులు చదువుకున్నారని అన్నారు. ఆయన తనయుడు, ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి మరిన్ని అడుగులు ముందుకు వేసి, గతం కంటే ఎక్కువగా విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. జెఎన్‌టియులో పనిచేస్తున్న నాన్ టీచింగ్ స్టాఫ్‌కు టైమ్ స్కేల్‌ను వర్తింపజేయాలని మంత్రిని కోరారు.

జెఎన్‌టియుజివి వైస్ ఛాన్సలర్ జివిఆర్ ప్రసాదరాజు, ఛీఫ్ ఇంజనీర్ వి.శ్రీనివాసులు, రిజిస్ట్రార్ జి.స్వామినాయుడు, వైస్ ప్రిన్సిపాల్ గురునాధ్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి డాక్టర్ పి.సూర్యనారాయణరాజు, రాజాం ఎంఎల్‌ఏ కంబాల జోగులు, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, జెఎన్‌టియుజివి డైరెక్టర్ జయసింహ, ప్రిన్సిపాల్ శ్రీకుమార్, వివిధ విభాగాల ప్రొఫెసర్లు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్యాషన్ రంగంలో మెరుగైన ఉపాధి అవకాశాలు



**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** ఫ్యాషన్ రంగంలో రానించిన వారికి ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) జాయింట్ డైరెక్టర్ ఎల్.మదన్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం డాబా గార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాలా మంది యువత ఫ్యాషన్ రంగంలో రానిస్తున్నారని చెప్పారు.

ఈ రంగంలో 25వేల నుంచి 50వేల జీతాలు లభించే ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ రంగంలో ఆసక్తి ఉన్న యువత తమ ఇన్స్టిట్యూట్లో చేరితే వారిని ఈ రంగంలో నిపుణులుగా తీర్చిదిద్ది వారి భవిష్యత్తుకు భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో ఉన్న యువతకు మరిన్ని మంచి అవకాశాలు కల్పించాలని తమ భావిస్తున్నట్లు చెప్పారు. సుమారు ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సు నాలుగు సంవత్సరాలు ఉంటుందని అన్నారు. చాలా మంది విద్యార్థులకు సబ్సిడీ కూడా ఉంటుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు నిఫ్ట్ భరోసా పేర్కొన్నారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్ ) క్యాంపస్ హెడ్ ప్రొఫెసర్ అన్నాజీ శర్మ మాట్లాడుతూ నిఫ్ట్ లో యువత చేరాలని చెప్పారు. ఫ్యాషన్ రంగంలో తమకంటూ ఒక ప్రత్యేకత ను, గుర్తింపును తెచ్చుకోవాలని తెలిపారు. డిజైన్ స్ట్రీమ్, టెక్నాలజీ స్ట్రీమ్, మేనేజ్మెంట్ స్ట్రీమ్ కోర్సులలో ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లుతెలిపారు. www.nift.ac.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఆంధ్ర, తెలంగాణలో నిఫ్ట్ కు మంచి గుర్తింపు ఉందని చెప్పారు. ఇక్కడ చేరిన చాలా మంది విద్యార్థులు మెరుగైన ఉపాధి అవకాశాలను పొందారని, ప్రస్తుతం వాళ్ళు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు.ఈ కోర్సులలో విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా వారు సరైన నిర్ణయం తీసుకొని ఈ కోర్సులలో చేరి భవిష్యత్తులో వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని భావిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ అవినాష్, అసిస్టెంట్ డైరెక్టర్ గణేష్ పాల్గొని మాట్లాడారు.

# సమష్టి కృషితోనే సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోగలం



**విజయనగరం:** వివిధ విభాగాల్లో పని చేస్తున్న జిల్లా, క్షేత్ర స్థాయి అధికారుల సమష్టి కృషితోనే సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోగలమని మాజీ సీఎస్, ముఖ్యమంత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్ సమీర్ శర్మ పేర్కొన్నారు. జిల్లా స్థాయి అధికారులకు, కింది స్థాయి ఉద్యోగులకు మధ్య సమాచార లోపం ఉండకూడదని, పటిష్ఠమైన సమాచార వ్యవస్థను రూపొందించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన వివిధ రకాల యాప్‌లను వినియోగించటం ద్వారా ఎప్పటికప్పుడు ప్రగతి నివేదికలను, సమాచార నివేదికలను ఆన్‌లైన్ ప్రక్రియలో నమోదు చేసుకోవచ్చని హితవు పలికారు. ఒక్క పర్యటనలో భాగంగా శనివారం జిల్లాకు విచ్చేసిన ఆయన స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారితో కలిసి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై వివిధ విభాగాల అధికారులతో సమీక్షా నిర్వహించారు.

సామాజిక సమతౌల్యత దెబ్బతినకుండా అన్ని వర్గాల ప్రజలకు అన్ని రకాల సేవలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సుకు దోహదపడే పథకాలను సంపూర్ణ స్థాయిలో అమలు చేయాలని సూచించారు. గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని, ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేయటం ద్వారా వారి ఆరోగ్య పరిరక్షనకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. వైద్యారోగ్య శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని చిన్నారుల, మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పాఠశాల స్థాయిలో ఉండే పిల్లల ఆరోగ్య పరిరక్షణకు పటిష్టమైన విధానాలు రూపొందించి అనుసరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, విద్య, వైద్యం తదితర రంగాల్లో సమాచార చేరవేతకు అనుకూలమైన యాప్‌లను అనుసరించాలని సూచించారు. పారిశుద్ధ్య చర్యలు ఎప్పటికప్పుడు చేపట్టాలని, కాలుష్య రహిత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు.

సమీక్షా సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ సూర్యకుమారి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు జిల్లాలో అనుసరిస్తున్న విధానాల గురించి, అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ఆధునిక పద్ధతులను, ప్రణాళికాయుతమైన విధానాలు అవలంబించటం ద్వారా భవిష్యత్తులో మరిన్ని ఆశాజనక ఫలితాలు సాధిస్తామని పేర్కొన్నారు. సీపీవో బాలాజీ జిల్లాలో చేపట్టిన చర్యల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి ప్రగతి ఫలాలను వివరించారు.

సమావేశంలో అన్ని విభాగాల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల 175వ ఊంజల సేవ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానికగవరపాలెం శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం లో శ్రీ గౌరీ పరమేశ్వరుల 175వ ఊంజల్ సేవ శుక్రవారం రాత్రి ఘనంగా జరిగినది.ఈ కార్యక్రమం దేవాలయ అర్చకులు.అంపోలు గోపాల కృష్ణ శర్మ , పొందూరు సూర్య నారాయణ శాస్త్రి,శేషు, సాయి , వేదవిదులైన పండితులచే నిర్వహించ బడింది. ఈ ఉంజల్ సేవలో దాడి జగరామ అప్పారావు లక్ష్మి దంపతులు, దాడి నాయుడు విజయ దంపతులు, కుటుంబంసభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులు శ్రీ గౌరీ పరమేశ్వరి అమృతవర్షిని పెతకం శెట్టి సుజాత శిష్య బృందం , శ్రీ గౌరీ గీత మహిళా మండలి శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి శ్రీ అయ్యప్ప భక్త బృందం పాల్గొనడం జరిగింది . ఆలయ కమిటీ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది

పంచాంగం

శనివారం 17-12-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత రుతువు
మార్గశిర మాసం

| | |
|---|---|
| తిథి | : బ. దశమి రా. 03.33 |
| నక్షత్రం | : హస్త ఉ. 10.14 |
| వర్జ్యం | : రా. 06.18 ల 07.54 |




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


# అంత్యక్రియలకు ఫీజు వసూలు సిగ్గుచేటు



**పశ్చిమగోదావరి:** ఏలూరు స్మశాన వాటికలో అంత్యక్రియలకు ఫీజు వసూలు సిగ్గుచేటని ఏపీ పట్టణ పౌర సమాఖ్య కన్వీనర్ సీహెచ్ బాబురావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.5 వేలు వసూలు తీర్మానాన్ని వైసీపీ ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కాటికాపర్లకు నగరపాలక సంస్థ వేతనాలు చెల్లించాలన్నారు. అంత్యక్రియలు ఉచితంగా చేయాలన్నారు. అంత్యక్రియల నిర్వహణ స్థానిక సంస్థల చట్టపరమైన బాధ్యత వహించాలని సూచించారు. పట్టణ సంస్కరణల పేరుతో కేంద్రం, ఏపీ ప్రభుత్వాలు వసూళ్లను ఆపాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థలు ప్రజలకు సేవ చేసే సంస్థలుగానే ఉండాలన్నారు.

# అంగన్వాడీ హెల్పర్స్‌కు ప్రమోషన్స్ ఇవ్వాలి




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** అంగన్వాడీ హెల్పర్స్ కు ప్రామోషన్స్ ఇవ్వాలనిఅంగన్వాడీ జిల్లా కార్యదర్శి గంట జ్యోతి పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా అంగన్వాడి హెల్పర్ ప్రమోషన్పై సిడిపిఓకి రిప్రజెంటేషన్ అందజేశారు.ప్రాజెక్టు పరిధిలో హెల్పర్ ప్రమోషన్ విషయంలో చినబొండపల్లి బాలగుడబగోపాలపురం నుండి వర్కర్స్ గా జీవో ప్రకారం ప్రమోషన్ చేస్తూ ఇచ్చిన ఆదేశాలను తిరిగి ఐటిడిఏ పిఓ తీసుకున్నారు చిన్న బండపల్లి వన్ సెంటర్ లో రిటైర్మెంట్ అయిన కారణంగా అదే సెంటర్ లో ఇవ్వకుండా అన్యాయం చేశారని అంగన్వాడీ జిల్లా కార్యదర్శి గంట జ్యోతి అన్నారు అదే సెంటర్లో పనిచేస్తున్న లత శ్రీ కి ఇవ్వకుండా మూడో సెంటర్ లో పనిచేస్తున్న హెల్పర్ కి ఇవ్వడమో అన్యాయమని ఇందిరా అన్నారు. బాల గొడవ చిన్న బండపల్లి గోపాలపురం హెల్పర్లకు ఆర్డర్ ఇచ్చి తీసుకోవటం అన్యాయమని సిఐటియు నాయకుల జి వెంకటరమణ చెప్పారు వెంటనే ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తుందివిజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు ధర్మవతి గౌరీ రాజేశ్వరి జ్యోతి విజయలక్ష్మిఅంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# వి-శాఖ సమాచారమ్

ఆదివారం 18-12-2022


## నిద్రలో మెలకువవస్తే....

రాత్రి నిద్రమ్మొదలవగానే.. లోపల ఒక్కొక్క ఆర్గాన్ డ్యూటీ ఎక్కుతయ్. 'ఈ టైంకి నువ్వు ! ఫలానా టైంకి నువ్వు' అని వంతులు పెట్టుకొని షిఫ్ట్‌వైజ్ పని చేసుకుంటయ్. వాటికి ఎలాంటి డిస్టర్బెన్స్ లేకుండా పని చేసుకుంటే.. నిద్ర కూడా సుఖంగా ఉంటది. వాటికేదన్నా ప్రాబ్లమ్ వస్తే.. అవి మన నిద్రని డిస్టర్బ్? చేస్తయ్. నిద్ర మధ్యలో ఒకే టైం రోజూ మెలకువ వచ్చిందంటే ఆ టైమ్‌ల డ్యూటీ చేస్తున్న ఆర్గాన్‌కి సుస్తీ చేసినట్టు! అంటే టెస్ట్‌లు లేకుండా ఆర్గాన్ హెల్త్ కండిషన్‌ని గుర్తు పట్టొచ్చన్నమాట !

చాలామందికి నిద్ర పోయేటప్పుడు మధ్యలో మెలకువ వస్తుంది. నిద్ర మధ్యలో ఒకట్రెండు సార్లు లేచి, మళ్ళీ నిద్రలోకి జారుకుంటారు. అయితే రోజూ ఒకే టైంకి మెలకువ వస్తుందంటే.. శరీరంలో ఏదో తేడా ఉన్నట అంటున్నారు డాక్టర్లు. మెలకువ వచ్చే టైంని బట్టి శరీరంలో ఎక్కడ ప్రాబ్లమ్ ఉందో చెప్పొచ్చంటున్నారు.

రిపేరింగ్ టైం నిద్ర పోయేటప్పుడు శరీరం.. ప్రాబ్లమ్స్‌ను రిపేర్ చేసుకుంటుంది. ఆరోజులో జరిగిన మెంటల్, ఫిజికల్ ఇంబాలెన్స్‌ను బాలెన్స్ చేసే ప్రయత్నం చేస్తుంది. హార్మోన్స్‌ను సమతుల్యం చేసి, మరుసటి రోజుకు శరీరాన్ని రెడీ చేస్తుంది. ఈ ప్రాసెస్ రాత్రంతా జరుగుతుంది. అయితే ఈ ప్రాసెస్ ఒక టైం టేబుల్ ప్రకారం జరుగుతుంది.

ఒక్కో అవయవానికి ఒక్కోటైం ఉంటుంది. ఆ టైంలో అవయవానికి ఏదైనా డిస్టర్బెన్స్‌ఉంటే పనికి ఆటంకం జరిగి, శరీరం మేల్కొంటుంది. అంటే మెలకువ వచ్చే సమయాన్ని బట్టి.. అవయవాల పనితీరుని డిసైడ్ చేయొచ్చన్న మాట.

శరీరం నిద్రలో ఉన్నా, మేల్కొని ఉన్నా తన పనితీరుకి సంబంధించిన సిగ్నల్స్‌ని ఎప్పుడూ ఇస్తూనే ఉంటుంది. వాటిని అర్థం చేసుకొని మార్పులు చేసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటాం. నిద్రకు ఆటంకం కలుగుతుందంటే ఎక్కడో, ఏదో ప్రాబ్లమ్ ఉన్నట్టు లెక్క. ఆ ప్రాబ్లమ్‌ని ఎలా కనిపెట్టాలో చూద్దాం.

9-11 తొమ్మిది నుంచి పది గంటల మధ్యలోనే చాలామంది నిద్రలోకి జారుకుంటారు. అయితే కొంతమందికి ఇలా పడుకోగానే అలా మెలకువ వస్తుంది. తొమ్మిదింటికి పడుకుంటే పదకొండులోపే మెలకువ వచ్చి, సరిగా నిద్ర పట్టక ఇబ్బంది పడుతుంటారు. 11గంటలలోపు మెలకువ వచ్చిందంటే.. మెదడు ఎక్కువగా ఆలోచిస్తున్నట్టు లెక్క. ఇలాంటి వాళ్ల ఎక్కువగా ఒత్తిడిని ఫేస్ చేస్తున్నట్టు అర్థం. అలాగే తొమ్మిది నుంచి పదకొండు గంటల మధ్య థైరాయిడ్ గ్లాండ్ యాక్టివ్‌గా ఉంటుంది. ఈ టైంలో నిద్రకు డిస్టర్బెన్స్ వస్తుందంటే.. థైరాయిడ్ ప్రాబ్లమ్స్ ఉండే అవకాశం కూడా ఉంది. అందుకే ఇలాంటి వాళ్ళు ఆరోగ్యకరమైన లైఫ్‌స్టైల్‌ని అలవరచుకోవాలి. పండ్లు, కూరగాయలు, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ , విటమిన్%--%ఎ ఉన్న ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలి. మెడిటేషన్ చేయడం, శుభ్రమైన నీళ్ళు తాగడం, స్వచ్ఛమైన గాలి పీల్చడం మంచిది. రోజూ అరగంట వ్యాయామం తప్పనిసరిగా చేయాలి. కొవ్వు, ఉప్పు తక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి.బి

11--1 సాధారణంగా రాత్రి 11గంటల నుంచి ఒంటి గంట మధ్యలో గాల్ బ్లాడర్ (పిత్తాశయం).. శరీరంలోని ఫ్యాట్స్‌ని కరిగిస్తుంది. గాల్ బ్లాడర్ నుంచి రిలీజ్ అయ్యే పైత్యరసం చిన్న పేగుల్లోకి వెళ్ళి, ఆహారం జీర్ణం అయ్యేందుకు హెల్ప్ చేస్తుంది. ఇందులోని ఎంజైమ్స్, కొవ్వు పదార్థాలను జీర్ణం చేసి, వాటి ద్వారా అందే ఏ, డీ, ఈ, కె విటమిన్లను శరీరానికి అందిస్తాయి. ఈ సమయంలో నిద్ర ఇబ్బందిగా మారిందంటే.. గాల్ బ్లాడర్ పని తీరు సరిగా లేదని అర్థం. ఇలాంటి వాళ్ల డైట్‌లో అన్‌హెల్దీ ఫ్యాట్స్, ఆయిల్స్‌ను తగ్గించాలి. పడుకునే ముందు ఈజీగా అరిగే ఆహారాన్ని తీసుకోవాలి.

1-3 ఒంటి గంట నుంచి మూడు గంటల మధ్యలో లివర్ యాక్టివ్‌గా ఉంటుంది. శరీరంలోని మలినాలను క్లీన్ చేసి, బ్లడ్‌ను ప్యూరిఫై చేస్తుంది. ఈ టైంలో మెలకువ వచ్చిందంటే.. లివర్‌లో ఏదో ప్రాబ్లమ్ ఉందని అర్థం. రాత్రిళ్ల ఎక్కువగా ఫ్యాట్ ఫుడ్స్ తిన్నా, ఆల్కహాల్ తాగినా ఇలా జరుగుతుంది. కాలేయం జీర్ణవ్యవస్థలో ముఖ్యమైన అవయవం. ఇది శరీరానికి కావాల్సిన రసాయనాలను తయారు చేసి, సరఫరా చేస్తుంది. మనం తీసుకునే ఆహారంలోని విషపదార్థాలను తనలో దాచుకుని, శరీరానికి హాని జరగకుండా కాపాడుతుంది. శరీరానికి గుండె ఎంత ఇంపార్టెంటో లివర్? కూడా అంతే ఇంపార్టెంట్. అందుకే ఈ టైంలో మెలకువ వచ్చే వాళ్ళు ఆల్కహాల్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. నీళ్ళు, ఆహారం కలుషితంగా ఉన్నాయేమో చూసుకోవాలి. కొవ్వు పదార్థాలు తగ్గిస్తే మంచిది.బి

3-5 3 గంటల నుంచి 5 గంటల మధ్యలో ఊపిరితిత్తులు ఆక్సిజన్‌ను ఎక్కువగా పంప్ చేస్తాయి. కండరాలకు రక్తం, ఆక్సిజన్ అందే సమయం ఇదే. ఈ సమయంలో మెలకువ వస్తోందంటే లంగ్స్‌లో సమస్య ఉన్నట్టు గుర్తించాలి. అందుకే ఇలాంటి వాళ్ల రెగ్యులర్‌గా బ్రీతింగ్ ఎక్సర్‌సైజులు, కార్డియో వ్యాయామాలు చేయాలి. జంక్ ఫుడ్స్ అస్సలు తీసుకోకూడదు. పడుకునే ముందు లైట్‌ఫుడ్ తీసుకోవాలి. భోజనం తర్వాత కొద్దిసేపు నడిస్తే, ఆహారం జీర్ణమై పడుకునే సమయానికి గాలి బాగా ఆడుతుంది.బి

5-7 5 నుంచి 7 గంటల మధ్యలో శరీరం టాక్సిన్స్‌ని బయటకు పంపుతుంది. శరీరం మొత్తాన్ని క్లీన్ చేసే టైం ఇది. అందుకే ఈ టైంలో మెలకువ వస్తే వెంటనే లేవడం మంచిది. లేచి కాలకృత్యాలు తీర్చుకుంటే.. హెల్దీగా, ఫ్రెష్‌గా రోజుని స్టార్ట్ చేయడానికి శరీరం రెడీ అవుతుంది. ఈ టైంలో మెలకువ వచ్చినా లేవకుండా అలాగే నిద్రపోతే.. శరీరం తాజాదనాన్ని కోల్పోయి, అలసిపోయినట్టు తయారవుతుంది. ఆ ఎఫెక్ట్ రోజంతా ఉంటుంది.బి

ఇవి కూడా.. ఎక్కువగా టీవీ చూడడం, మొబైల్ వాడడం, జంక్ ఫుడ్ తినడం, మద్యం, సిగరెట్ల లాంటి అలవాట్లు నిద్రను పాడుచేస్తాయి. నిద్ర సరిగా లేకపోతే అవయవాల పనితీరు మందగించి, బీపీ పెరగడం, గుండె సమస్యలు, ఒత్తిడి, ఆందోళన, నరాల బలహీనత, చేతులు తిమ్మిర్లు రావడం, రోగ నిరోధక శక్తి సన్నగిల్లడం లాంటి ఎన్నో సమస్యలు వచ్చే ప్రమాదముంది.

మంచి నిద్ర కోసం.. బినిద్రకు సరైన టైం టేబుల్ అలవర్చుకోవాలి.

6 నుంచి 8 గంటల నిద్ర ఖచ్చితంగా ఉండేలా చూసుకోవాలి.

ఆల్కహాల్, సిగరెట్ అలవాట్లకు దూరంగా ఉండాలి.

పడుకునే ముందు స్నానం చేయాలి. రాత్రిళ్ల లైట్ ఫుడ్ తీసుకోవాలి. రాత్రి 8 గంటలలోపే భోజనం ముగించాలి.

రాత్రిళ్ల టీవీ చూడడం, సెల్‌ఫోన్ వాడడం తగ్గించాలి.

## జగనన్న కోలనీ నిర్మాణం వేగవంతం చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగనన్న కోలనీ నిర్మాణం వేగవంతం చేయాలని జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ను ఆదేశించారు. శనివారం ఆయన పరవాడ మండలం దేశపాత్రుని పాలెంలోని జగనన్న కోలనీ లే-అవుట్ లో నిర్మిస్తున్న ఇళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేసి వారికి ఇళ్ళు కట్టించి ఇవ్వడం జరుగుతుందని అందులో భాగంగా దేశపాత్రుని పాలెంలో 194 ఎకరాలలో 5065 ప్లాట్లను అభివృద్ధి చేసి ఇళ్ళు నిర్మించేందుకు పనులు మొదలు పెట్టామని, మొదటి దశలో 1331 ఇళ్ళు నిర్మించడం జరుగుతుందని, వీటి ప్రాజెక్ట్ ఖరీదు రూ.7.98కోట్లని, ఒక్కొక్క యూనిట్ 340 చ. అ. ప్లింత్ ఏరియాలో నిర్మించడం జరుగుతుందని అన్నారు. జగనన్న ఇళ్ళలో ఒక ఫ్యామిలీ నివాసం వుండే విధంగా బెడ్ రూము, హాలు, కిచెన్, బాత్రూం, వరండా ఉంటాయని తెలిపారు. పనుల నాణ్యతలో రాజీలేకుండా పనులు నిర్వహించాలని ఇంజినీరింగ్ అధికారులను, సంభందిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. కాంట్రాక్టర్ కు కావలసిన మౌళిక వసతులైన ఫ్లడ్ లైట్లు, మంచినీరు, నీటి సంపులు, వాచ్మెన్ గది లాంటి వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో ప్రాజెక్ట్ డైరెక్టర్(యుసిడి) పాపు నాయుడు, డిసి(రెవెన్యూ) ఫణిరాం, జోనల్ కమిషనర్ సింహాచలం, ఎఎంఓహెచ్ డాక్టర్ కిరణ్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి శ్రీనివాస రావు, కార్యనిర్వాహక ఇంజినీరు ఆర్ పి రాజు, సహాయక ఇంజినీరు గోపి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ప్రజాసేవలో భాగస్వామ్యం కావాలి



**విజయనగరం (పూసపాటిరేగ, భోగాపురం):** క్షేత్ర స్థాయిలో ఉండే సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు మనస్ఫూర్తిగా ప్రజాసేవలో భాగస్వామ్యం కావాలని మాజీ సీఎస్, ముఖ్యమంత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి సమీర్ శర్మ పేర్కొన్నారు. శనివారం జిల్లాకు వచ్చిన ఆయన పూసపాటి రేగ, భోగాపురం సచివాలయాలను సందర్శించారు. అక్కడ అందుతున్న సేవలపై ఆరా తీశారు. వాలంటీర్ స్థాయి నుంచి మండల స్థాయి వరకు అందుతున్న సేవలపై ఈ సందర్భంగా ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పర్యటనలో భాగంగా పాఠశాల విద్యార్థులు, గర్భిణులతో ప్రత్యేకంగా మాట్లాడారు. స్థానికంగా ఉన్న పరిస్థితులపై, ప్రభుత్వం నుంచి అందుతున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు.

గర్భిణులు, 10 నుంచి 19 ఏళ్ల లోపు బాలికల ఆరోగ్య పరిస్థితి గురించి, బరువు తక్కువగా గల చిన్నారుల గురించి సంబంధిత విభాగాల అధికారులను, సిబ్బందిని ప్రశ్నించారు. ఆరోగ్యపరమైన చర్యల గురించి, అనుసరిస్తున్న విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. రక్తహీనత తక్కువగా ఉండే మహిళలను, చిన్నారులను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణ, తాగునీటి సదుపాయం ఇతర వసతులు సరిగా ఉండేలా చూసుకోవాలని డీఈవోను ఆదేశించారు. నాడు - నేడు పనులకు సంబంధించి తరచూ కన్వర్జెన్స్ సమావేశాలను నిర్వహించుకోవాలని అన్ని విభాగాల అధికారులకు సూచించారు.

అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలను తీర్చాలని, వారికేమైనా సమస్యలుంటే నిర్ణీత కాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వ్యవసాయ రంగానికి సంబంధించి భూసార పరీక్షలు, ఈ క్రాపింగ్ ఎప్పటికప్పుడు చేయాలని చెప్పారు. అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందేయాలని సూచించారు. సఖి గ్రూపులను బలోపేతం చేసి సేవలను మరింత విస్తృతం చేయాలని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం పథకం ద్వారా బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలని చెప్పారు. పథకాల అమల్లో, సేవల అందుబాటులో సమాచార లోపం తలెత్తకుండా ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను రూపొందించుకోవాలని సూచించారు.

ఆయన వెంట సీపీవో, జడ్పీ సీఈవో, డీపీఎం, డీఎం & హెచ్‌వో, ఐసీడీఎస్ పీడీ, డీఆర్డీఏ పీడీ, మెప్మా పీడీ, డీఈవో, సచివాలయాల జిల్లా కో-ఆర్డినేటర్, ఇతర జిల్లా స్థాయి అధికారుల, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## మా కాలనీకి కేశవస్వామి పేరు పెట్టాలి



**బిక్కవోలు, (విశాఖ సమాచారమ్):** తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక గ్రామం లో రెండు రోజులు గా నడుస్తున్న 16ఎకరాలు వ్యవసాయం భూమి లో కాలనీ కి మా పేరు పెట్టాలి అని అప్పుడు టీడీపీ ప్రభుత్వం, ఇప్పుడు వైస్సార్సీపీ ప్రభుత్వం, మా నాయకుడు పేరు పెడతాం అని చెపితే నే మా వ్యవసాయం భూమి లు నుండి దారి ఇచ్చాము అని ఆ కాలనీ కి అంబేద్కర్ కాలనీ అని పేరు పెట్టాలి అని దళిత నాయకులు ఒకరు కి ఒకరు పోటీ పడుతున్నారు.. ఈ నేపథ్యంలో అంబేద్కర్ విగ్రహన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చెయ్యడం కూడా జరిగింది ఇంకా పోలీస్ వారు ఇన్విస్టిగేషన్ చేస్తున్నారు. త్వరలో నే నిందితులను పట్టుకొంటామని ఎస్ ఐ బుజ్జి బాబు తెలిపారు.ఇప్పుడు మరొక అంశం వెలుగులోకి వచ్చింది. అక్కడ ఉన్న 16ఎకరాలు కాలనీ లో ప్రస్తుతం 150కుటుంబాలు నివాస గృహలు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నారు. వారు ఇప్పుడు అధికారులు వద్దకు మీడియా ముందుకు వచ్చి అప్పటిలో మా కాలనీ కి స్వర్గీయ నల్లమిల్లి మూలరెడ్డి పేరు పెడతాం అని తెలుగు దేశం పార్టీ నాయకులు,స్వర్గీయ డా, వైస్ రాజశేఖర్ రెడ్డి పేరు పెడతామని వైస్సార్సీపీ పార్టీ వారు కాలనీ వాసులు వద్ద సంతకాలు సేకరించారు. 10.12.2022 శనివారం రాత్రి వైస్సార్సీపీ నాయకులు ఆర్చి నిర్మించి వైస్ రాజ శేఖర్ రెడ్డి పేరు పెట్టారు. తరువాత రోజు 11.12.2022 రాత్రి దళిత సోదరులు డా. బి ఆర్ అంబేద్కర్ పేరున ఆర్చి నిర్మించి ఉన్నారు. మేము నివసించి ఉన్న 16ఎకరాలు కాలనీ వాసులు సంతకాలు ఇరు పార్టీలు నాయకులు సేకరించి ఉన్నారు.తప్ప మా యొక్క అభిప్రాయములను ఏ పార్టీ వారు అడిగి తెలుసుకోలేదు ప్రస్తుతం మాకు అనగా 16ఎకరాలు కాలనీ వాసులు కి ఇచ్చిన ఇండ్ల స్థలాలు పూర్వం శ్రీ కేశవ స్వామి వారు దేవస్థానం భూమి తీసుకోని మాకు ఇండ్ల స్థలాలు గా ఇచ్చిఉన్నారు. మా యొక్క కాలనీ వాసులు ఏకాభిప్రాయం మా యొక్క కాలనీ కి శ్రీ కేశవ స్వామి నగర్ అని నామకరణం చెయ్యాలని ఇరు రాజకీయ పార్టీ లు నాయకులను, అధికారులని, అక్కడ ఉన్న రెండు ఆర్చిలు తొలిగించాలని కేశవ స్వామి నగర్ గా పేరు పెట్టుటకు అధికారులు ద్వారా ఆదేశాలు జారీ చెయ్యాలి అని మండలం తహసీల్దార్ కార్యాలయం వారు కి ఎంపిడిఓ కార్యాలయం వారు కి వినతి పత్రం అందచేశారు.

## ఘనంగా వైశాఖి కాలంజియా సమావేశం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శనివారం వైశాఖీ కాలంజియా సొసైటీ,11 వ మహాసభ ఇందిరా ప్రియ దర్శిని స్టేడియంలో లో చాలా ఉత్సాహం గా జరిగింది. సమాఖ్య లో 360 సంఘాలు, సభ్యులు 4850 మంది ఉన్నారు. ఈరోజు మహాసభ లో 3000 మంది సభ్యులు పాల్గున్నారు. మొదట వేలంపేట పోస్ట్ ఆఫీస్ నుండి ర్యాలీ గా నడిచి , స్టేడియం చేరుకున్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్, దక్షిణ నియోజకవర్గం ఎం. ఎల్. ఏ పాల్గున్నారు. ఎం. ఎల్. ఏ. వార్షిక నివేదిక పుస్తకాన్ని ఆవిష్కరణ చేశారు, ఇంకా మాట్లాడుతూ ప్రభుత్వ పధకాలు అర్హత ఉన్నవారి కి అందుతున్నాయి అని, మహిళలకు రుణమాఫీ ఇప్పటికి 2 విడతలు వేశారు. ఇప్పుడు 3 విడత కూడా రిలీజ్ చేస్తారు అని చెప్పారు.

ఈ కార్యక్రమానికి ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ హేమలత గారు మాట్లాడుతూ, చిన్న పరిశ్రమ లు చేపల ఉత్పత్తి కోసం చేసే వారు ఉంటే, ఫిష్ ఆంధ్ర క్రింద సబ్సిడీ కి అప్లై చేసుకోవచ్చు అని చెప్పారు.

బ్యాంకు ఆఫ్ ఇండియా, జోనల్ ఆఫీస్ నుండి రాము గారు, హార్బార్ రోడ్, కొత్త రోడ్ మేనేజర్ వాసు గారు, రామ మూర్తి గారు హాజరు అయ్యారు.

ఈ కార్యక్రమం లో 35 వార్డ్ కార్పొరేటర్ వెల్లూరి భాస్కర్ గారు, ధాన్ ఫౌండేషన్ ప్రోగ్రాం లీడర్ శ్రీమతి రమ ప్రభ, రీజియన్ కో ఆర్డినేటర్ శైలజా గారు, సమాఖ్య కో ఆర్డినేటర్ అప్పలరాజు, లీడర్ లు గౌరి, మునమ్మ, సిబ్బంది మంగవేణి, సన్యాసమ్మ, దేవి తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల ముందు మత్స్యకారుల నిరసన

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శనివారం మత్స్య కార్మిక సంఘం, సిటు ఆధ్వర్యంలో ఫిషింగ్ హార్బర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ అండ్ ట్రైనింగ్ సంస్థ ఎదుట నిరసన కార్యక్రమం జరిగింది. మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ డిసెంబర్ 15వ తారీకు అర్ధరాత్రి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ అండ్ ట్రైనింగ్ సంస్థ నుంచి సిలిండర్ లీక్ అయ్యి విషవాయువులు వెలువడ్డాయని ఈ వాయువుని పీల్చిన స్థానికులు కళ్ళు తిరిగి స్పృహ కోల్పోవడం, కిందపడి గాయాల పాలవడం, చాలామందికి గొంతు పోయి మాట రాకపోవడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని, తమకు న్యాయం చేయమని అడిగిన మహిళపై వన్ టౌన్ సీ.ఐ చేయి చేసుకున్నారని, వీరంతా గత 40 సంవత్సరాలుగా ఇదే పరిస్థితుల్లో ఇక్కడ నివసిస్తున్నారని కావున జనావాసాల మధ్య ఇటువంటి విషవాయువులు కలిగిన సంస్థలను తొలగించాలని ఇటీవల జరిగిన ఎల్.జి పాలిమర్స్ ఘటన ఇందుకు నిదర్శనమని అన్నారు. ప్రభుత్వం చొరవ చేసుకొని తగు చర్యలు తీసుకునేంతవరకు పోరాటం కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమం నేపథ్యంలో సిఐటియు నాయకులు ఎం సుబ్బారావు గారిని పోలీసులు పంజా జంక్షన్లో గల సిఐటియూ ఆఫీస్ వద్ద నిలపరించి నిర్బంధించడం దుర్మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త అగ్రహారం కాలనీ ప్రెసిడెంట్ అమ్మోరు, పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## విశాఖలో టాకో బెల్ రెస్టారెంట్ ప్రారంభం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచంలోని ప్రముఖ మెక్సికన్-ప్రేరేపిత రెస్టారెంట్ బ్రాండ్ అయిన టాకో బెల్, ఆంధ్రప్రదేశ్‌లోని సుందరమైన బీచ్‌లకు ప్రసిద్ధి చెందిన విశాఖపట్నంలో తన మొదటి రెస్టారెంట్‌ను డిసెంబర్ 16, 2022న ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది. వైజాగ్ నివాసితులు ఇప్పుడు దీన్ని ప్రారంభించనున్నారు. టాకో బెల్ యొక్క క్రేవ్-ఎబుల్ టాకోస్‌ను రుచి చూడగలరు. అసిల్మెట్టా జంక్షన్, ఎదురుగా సౌకర్యవంతంగా ఉంది. ఆర్టీసీ కాంప్లెక్స్, వైజాగ్, బ్రాండ్ యొక్క సరికొత్త రెస్టారెంట్ టాకోస్ మరియు బర్రిటోస్ నుండి ఎపిక్ స్పెషాలిటీలు మరియు కాంబోల వరకు మెక్సికన్-ప్రేరేపిత ఇష్టమైన వాటి కోసం ఒక-స్టాప్ గమ్యస్థానంగా ఉంటుంది. దీని ప్రారంభం కారణంగా, విశాఖపట్నంలోని కొత్త టాకో బెల్ రెస్టారెంట్ దాని అన్ని మెను ఐటెమ్‌లను ఐఎన్ఆర్ 149కి మాత్రమే, ప్రత్యేకంగా ప్రారంభించిన తేదీన అందిస్తుంది.

తాజా రెస్టారెంట్ ప్రారంభోత్సవం గురించి బర్మన్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సౌరభ్ కుమార్ మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం నగరంలో మా మొదటి రెస్టారెంట్‌ను ప్రారంభించడం మాకు చాలా ఆనందాన్ని ఇస్తుంది.

## అత్యంత వైభవంగా ప్రారంభమైన శ్రీనివాస కళ్యాణం





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ వ్యాపారవేత్త ఎం.వి.ఆర్ ఇండస్ట్రీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు నిర్వహిస్తున్న అలి వేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం శనివారం సాయంత్రం అత్యంత వైభవోపేతంగా ప్రారంభమైంది. కళ్యాణ మహో త్సవం సందర్భంగా వెంకటేశ్వరరావు సూర్య కుమారి దంపతులు స్థానిక సుంకరమెట్టు శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద నుండి స్వామివారి విగ్రహాల ఊరేగింపులో వెంకటేశ్వ రరావు తలపై పూర్ణ కలశాన్ని మంచి ముత్యాలు పగడాలు పట్టు వస్త్రాలను పెట్టుకొని సతీ సమేతంగా ఊరేగింపులో పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా నలుమూలల నుండి వందలాదిగా తరలి వచ్చిన వెంకటేశ్వరరావు అభిమానులు ఈ ఊరే గింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిటికెళ్ల భజనలు, కోలాటకాలు, తప్పె డు గుళ్ళు, నవదుర్గలు, పొడుగు కాళ్ల మనుషులు వం టి జానపద కళ రీతు లు నేలవేశాలు పాల్గొ న్నాయి. పెద్ద సం ఖ్యలో బౌన్సర్లు ఊరే గింపులో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ కార్యక్రమంలో పలు రాష్ట్రాల నుండి రాజకీయ ప్రముఖులు, సినీ సెలబ్రిటీస్ పాల్గొం టున్నట్టు ముత్యాల వెంకటేశ్వరరావు యువసేన సభ్యులు తెలిపారు. అలాగే లక్ష 50 వేల మంది ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు వస్తారని అంచ నా వేస్తున్నారు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పట్టణంలో పలు ప్రాంతాలలో ఎల్ఈడి బోర్డులు ఏర్పాటు చేశారు. నెహ్రూ చౌక్ నుండి రామచంద్ర థియేటర్ ముత్యాల వెంకటేశ్వ రరావు స్వగృహం వద్ద కళ్యాణ వేదిక వరకు విద్యుత్ దీపాలంకరణలతో విద్యుత్ కటౌట్లతో, సామ్యూనాలతో ఈ ప్రాంతమంతా పండగ వాతావరణం నెలకొంది.

## నేడు పాడేరులో గిరిజన ఉద్యోగుల సింహ గర్జన



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఉద్యోగుల న్యాయ మైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎ పి సి పిఎస్ ఈ ఎ జిల్లా అధ్యక్షుడు మసాడ ఈశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు లో రేపు తేది. 18.12.2022 న ఆంధ్ర ప్రదేశ్ సి. పి. ఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించబడుతున్న సింహగర్జన కార్యక్రమం నకు అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నది.

ఈ సింహగర్జన కు జిల్లా లోని అన్ని శాఖల ఉద్యోగ ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా తరలిరావాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి కోరారు. పెన్షన్ అనేది ఉధ్యోగి హక్కు ఐదు సంవత్సరాలు ఉండే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకే పెన్షన్ సదుపాయం ఉంటే ముప్పై ఐదు సంవత్సరాలు ఉధ్యోగం చేసిన ఉధ్యోగులకు పెన్షన్ నిరాకరించడం దురదృష్టకరమైన విషయం. కావున ప్రభుత్వం వెంటనే ఉధ్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్ CPSను రద్దు చేసి OPSను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

రేపు అన్ని మండలాల నుంచి అధిక సంఖ్యలో ఉధ్యోగ ఉపాధ్యాయులు రేపటి సింహ గర్జన సభకు తరలిరావాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం, ట్రెజరర్ వంతాల రామారావు, జిల్లా CPSEA అధ్యక్షుడు మాసాడ ఈశ్వరరావు కోరారు.

# సహజాసహజం

"ఏవండీ, ఓసారి వస్తారా?"

ఎవరో కిటికీ దగ్గర నుంచి పిలవడంతో అతను బయటకు వెళ్లాడు. ఆమె ఏమీ చెప్పకుండా గబగబా తన ఫ్లాట్‌లోకి దారితీసింది. అప్పుడే స్నానం చేసినట్టుంది. గుండెలపై దాకా లంగా కట్టుకుంది. చీర అడ్డంగా ఓణీలా వేసుకుంది. తెల్లని కుడి భుజంపై నీళ్లు మెరుస్తున్నాయి.

క్వశ్చన్ మార్క్ ముఖంతో వెనకే వెళ్తున్న అతడు, ఆమె ఆగడంతో ఆగాడు. అటాచ్డ్ బాత్‌రూమ్ వున్న బెడ్ రూమ్‌లో ఆగిన ఆమె బట్టలు వున్న అల్మారా వైపు చూపించింది.

ఏమిటా అన్నట్టు జాగ్రత్తగా చూసాకా, అతడికి అర్థమయ్యింది. నెమ్మదిగా దగ్గరకు వెళ్లి రెండు చేతులతో దాన్ని పట్టుకోబోయాడు. అది రెక్కలు విదిలించుకుంటూ రివ్వున ఎగిరి హాల్లోకి పోయింది. అది అలా ఎగిరిందో లేదో, ఆవిడ రెండు చేతులతో చెవులు మూసుకుంటూ తలవంచుకుని కెవ్వుమని అరిచింది. దాని రెక్కల చప్పుడికి, ఆమె అరుపు తోడవ్వడంతో అతడు కూడా చెవులు మూసుకుంటూ తలొంచుకున్నాడు.

"మరీ అంత గట్టిగా అరవకండి, నాదసలే వీక్ గుండె. అది బెదిరి పోవడం కాదు, నా గుండె ఆగిపోతుంది" అన్నాడతను, నవ్వుతూ.

చీర సరిగా కప్పుకుంటూ ఆమె పెద్దగా నవ్వింది.

"నేను స్నానానికి వెళ్లాను. ఆయన ఆఫీసుకు వెళ్లేప్పుడు బాల్కనీ తలుపు తెరిచినట్టున్నాడు. ఇది సరాసరి బెడ్ రూమ్‌లోకి వచ్చేసింది." అందావిడ.

అతడు నిదానంగా హాల్లోకి వచ్చి మెయిన్ డోర్, బాల్కనీ తలుపులు బార్లా తెరిచి.. అడుగులో అడుగేసుకుంటూ డైనింగ్ టేబుల్ కుర్చీ మీద వాలిన దాని దగ్గరకు వెళ్లాడు. అది నిటారుగా మెడ సాచి, కంగారుగా అటూఇటూ చూస్తూ దారి వెతుక్కుంటోంది. తన రొమాంటిక్ మూడ్‌ని చెడగొట్టినందుకు, అది అతడి వైపు కాస్త కోపంగా చూస్తూ, చివరికి బాల్కనీ వైపు నుంచి రివ్వున బయటకు ఎగిరిపోయింది.

"హమ్మయ్య, థ్యాంక్సండీ. సమయానికి వచ్చారు. నాకైతే ఎంత భయమేసిందో.." అంటూ గబగబా వెళ్లి బాల్కనీ తలుపులు మూసేసింది.

"ఫర్వాలేదులెండి" అని అతడు తన ఫ్లాట్‌లోకి వచ్చేసాడు.

కాసేపటి తర్వాత ఆమె కారిడార్‌లో ఎండ పడుతున్న దగ్గరకు నిలబడి, జుట్టు తుడుచుకుని.. ఆరబెట్టుకుంటూనే ఫోన్‌లో వాళ్లాయనకు క్లాసు పీకుతోంది. బహుశా సహాయం చేసిన పక్క ఫ్లాట్ ఆయనకు కూడా వినిపించాలని కాబోలు, కాస్త గట్టిగానే మాట్లాడుతోంది.

"ఎన్నిసార్లు చెప్పాను ఓసారి అసోసియేషన్ వాళ్లతో మాట్లాడండి అని. లేదంటే మనమే ఆ నెట్ ఏదో వేయించుకుందామని? పట్టించుకోవు. పావురాలేమో సొంత ఇంట్లోకి వచ్చినట్టు వచ్చేస్తున్నాయి. అవి ఫొటో ఫ్రేములు, ఫ్లవర్ వాజుల్లాంటివి పగలగొడితే నష్టం ఎవరికి? డబ్బుల సంగతి సరే, అవన్నీ ఎత్తుకుంటూ కూర్చోవాలంటే నా వల్ల కాదు. ఆఫీసుకు కూడా లేటైపోదా నాకు? సమయానికి ఆయన వచ్చారు కాబట్టి సరిపోయింది. లేకపోతే.."

ఆమె వాక్ ప్రవాహం సాగిపోతోంది. పక్క ఫ్లాట్ ఆయనకు అన్నీ వినబడ్డాయి. కానీ, ఏమీ విననట్టే ఊరుకున్నాడు.

"ఏమే పోపు ఘాటు నీ దాకా వచ్చిందా, పుసుక్కున వచ్చేసావ్?" అందావిడ, ఓ చేత్తో అట్లకాడతో మూకుట్లోని పోపును మెదుపుతూ. ఆ పోపులో కాసిన వెల్లుల్లి పాయలు కూడా వేసి మళ్లీ కలుపుతూ తలెత్తి కిటికీలోంచి బయటకు చూసింది.

"ఏమే.. ఒంటికన్ను రాక్షసిలా మెడెత్తుకుని టిక్కూటిక్కూ చూస్తావుగాని పలకవేం? వంటయ్యాక ఓ ముద్ద పడెయ్యమంటావా? బ్రేక్ ఫాస్ట్ చేసావో లేదో.." అంది నవ్వుకుంటూ.

హాల్లో కూర్చున్న అతడికి ఆమె మాటలు వినబడుతున్నాయి. ముందు ఫోన్ మాట్లాడుతోందని అనుకున్నాడు. తర్వాత ఎవరితోనో మాట్లాడుతోందని అనిపించి వంటింటి గుమ్మం దగ్గరకు వచ్చి కుతూహలంగా చూశాడు.

ఎవరో వచ్చినట్టు అనిపించి వెనక్కి తిరిగి చూసిందామె.

అతడిని చూసి 'ఏంటి' అన్నట్టు కళ్లెగరేసింది.

అతడు ఏమీ లేదన్నట్టు తల అడ్డంగా ఊపాడు. కానీ, అతడి చూపులు దేన్నో వెతుకుతున్నట్టున్నాయి.

"ఏంటో చెప్పొచ్చుగా? ఇప్పుడు రావడం కుదరదు. దొరక్క దొరక్క సెలవు దొరికింది కదాని, పొడులు చేసే పని పెట్టుకున్నా. నేనివన్నీ వేయించి ఇస్తే, చల్లారక అమ్మ మిగిలిన పని పూర్తి చేస్తుంది" అందామె విసుగుని దాచుకుంటూ.

అతడు నెమ్మదిగా "అహా, అందుక్కాదు. నువ్వు ఎవరితోనో మాట్లాడుతున్నట్టు అనిపిస్తే.." అన్నాడు.

"అంటే, నన్ను అనుమానిస్తున్నావన్న మాట" అంటూ అతడి వైపు చురచురా చూస్తూ, "అదిగో, దానితో మాట్లాడుతున్నా" అని కిటికీవైపు అట్లకాడ చూపించింది.

'వీడు ఇక్కడికి కూడా దాపురించాడా' అన్నట్టు చూసి వంటింటి కిటికీ దగ్గర నుంచి రివ్వున ఎగిరిపోయింది పావురం.

అతడు గబుక్కున వంటింటి కిటకీని సరిగా వేస్తూ, "పావురాలు మరీ ఎక్కువైపోతున్నాయ్. పొద్దున్న ఏకంగా పక్కవాళ్ల ఇంట్లోకి దూరిపోయింది" అన్నాడు.

"తెలిసింది, అలాంటప్పుడు ప్రజాసేవ చేయడానికి తమరు ఎలాగూ రెడీగా వుంటారుగా" అంది ఎకసెక్కంగా.

ఆమె వ్యంగ్యాన్ని పట్టించుకోకుండా "అందుకే కేవలం బాల్కనీకే కాకుండా, మొత్తం అపార్ట్ మెంట్ అంతటికీ నెట్ వేయిస్తే బావుంటుందని అనుకుంటున్నాం" అన్నాడు.

"ఆ చేత్తోనే మనుషులకు కూడా వేస్తారేమో కనుక్కోండి, నెట్టు" అని శబ్దం వచ్చేలా మూకుట్లో వాటిని అట్లకాడతో కలపడం ప్రారంభించిందామె.

పరిస్థితి విషమిస్తోందని గ్రహించి అతడు నెమ్మదిగా హాల్లోకి జారుకున్నాడు.

"మమ్మీ, మమ్మీ.. ఇది చూడు, నేను దగ్గరకు వెళ్లినా బెదిరిపోవడం లేదు. అలాగే కూర్చుని వుంది" అంది పాప, కాస్త కంగారుతో కూడిన సంబరంతో.

ఆమె కూడా బాల్కనీలోకి వెళ్లి, చూసింది. ఒక పావురం ఖాళీగా వున్న పూలకుండీలో కూర్చునుంది. అందులో మరువం వుండేది. దాన్ని ఈ పావురాలే అప్పుడు కాస్త, అప్పుడు కాస్త పీకేసాయి. ఆమె, పిల్ల దగ్గరకు రావడంతో ఆ పావురం కంగారు, కంగారుగా కదలడం మొదలుపెట్టింది. కానీ, లేవడం లేదు. ఎగిరే ప్రయత్నం అసలే చేయడం లేదు.

ఆమె కాస్త పరిశీలనగా చూసింది. కానీ, ఏమీ అర్థం కాలేదు. అతడిని పిలిచింది.

"ఏమైందంటావ్, దీనికి? అలా కంగారు పడుతోంది" అంది.

"ఏమో నాకు మాత్రం ఏం తెలుసు. నేనేమైనా పక్షి శాస్త్రవేత్తనా?" అని విసుక్కున్నాడతడు.

ఆమె మరింత పరిశీలనగా పావురాన్ని చూసి "కొంపదీసి చస్తుందో ఏమో?" అంది.

వెంటనే పాప "పాపం మమ్మీ" అంది.

ఆమె, పాపను దగ్గరకు తీసుకుని చుట్టూ దృష్టి సారించింది. బాల్కనీ పక్కనున్న బెడ్ రూం విండో షేడ్‌పై ఇంకో పావురం ఉంది. జాగ్రత్తగా గమనిస్తే, అది ఈ కుండీలో పావురాన్ని, తమను జాగ్రత్తగా గమనిస్తున్నట్టు అనిపించిందామెకు. అదేదో గమ్మత్తుగా అనిపించింది.

వీరి హడావిడికి పెద్దావిడ కూడా బాల్కనీలోకి వచ్చింది.

"ఏంట్రా, ఏమైంది?" అంది వస్తూనే.

"ఏం లేదు, అమ్మమ్మా. ఈ పావురం కుండీలో కూర్చుని ఎగరలేకుండా వుంది. ఏమైందోనని చూస్తున్నాం" అంది పాప.

ఆవిడ తేరిపార చూసి, పావురం పరిస్థితిని గమనించింది. ఆమెకు అర్థమైంది.

"అవతలకు నడవండి. ఊరికే వెధవగోలా, మీరూనూ" అని అందరినీ గదమాయించింది. తండ్రీ కూతుళ్లు అవతలకి వెళ్లగానే..

"గుడ్లు పెడుతున్నట్టుందే" అందావిడ తన కూతురుతో.

"అవునా?" అని ఆశ్చర్యపోయింది కూతురు.

"ఏం చదువులో ఏమిటో? పిల్లనైతే కన్నావుగానీ ఏమీ తెలియదు. సంపాదన మీదే ధ్యాస తప్ప.." అని పెద్దావిడ మొదలెట్టింది.

అంటున్నది తల్లే కాబట్టి, ఆమె ఏమీ మాట్లాడలేదు. కాసేపయ్యాక, ఇద్దరూ లోపలకు వచ్చేశారు. పెద్దావిడ బాల్కనీ డోర్ మూసేసింది, పావురానికేమీ ఇబ్బంది కలుగదని హామీ ఇస్తున్నట్టు.

"మనం వాటి ప్లేస్‌లోకి వచ్చాం. వాటన్నిటినీ తరిమేశాం. అవి ఎక్కడికి పోతాయ్? అందుకే అవి మన చుట్టుపక్కలే తిరుగుతున్నాయ్" అన్నాడు ఒకాయన.

"అందరికీ నీడ కావాలిగానీ, ఒక్కరూ ఒక్క మొక్క నాటడానికి ముందుకు రారు" అన్నాడు మరొకాయన, తన వాట్సప్ పరిజ్ఞానాన్ని ప్రదర్శిస్తూ.

"మా పిల్లలు అయితే హడలిపోతున్నారు. కొంచెముంటే ఫ్లవర్ వాజ్ పగిలిపోయేది" ఇంకొకావిడ ఆగ్రహం ప్రదర్శించింది.

అందరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నత స్థానాల్లో వున్నవారే. కొంతమందికి మాత్రం బిజినెస్‌లు. అయినా, ఆ అసోసియేషన్ మీటింగ్ చేపల మార్కెట్‌లా గందరగోళంగా ఉంది. ప్రతి ఒక్కరూ తమ ప్రజ్ఞను ప్రదర్శించుకోవాలని చూసేవారే. అసలు పరిష్కారం దిశగా ఆలోచించేవారు మాత్రం ఒక్క చేతిపై లెక్కించ గలిగేంత మంది మాత్రమే ఉంటారు. చివరకు వాళ్లే అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రెటరీతో కలిసి నిర్ణయం తీసుకున్నారు. రెగ్యులర్‌గా ఇస్తున్న మెయింటెనెన్స్ తో సంబంధం లేకుండా, బిల్డింగ్ మొత్తానికి నెట్ వేయించడానికి విడిగా ప్రతి ఫ్లాట్ వాళ్లు డబ్బులు ఇవ్వాలని తేల్చారు. ఫ్లాట్‌కి ఎంత పడుతుందనేది తర్వాత చెప్తామని అన్నారు.

అలా ఆ మీటింగ్ అప్పటికి ముగిసింది.

పెద్దావిడ అన్నట్టుగానే ఆ పావురం కుండీలో మూడు గుడ్లు పెట్టింది. కాసేపు బయటకు పోయినా, ఎక్కువసేపు వాటి మీదే కూర్చుంటోంది. గుడ్ల మీద కూర్చునే పావురాన్ని ఆడదనీ, పక్కనెక్కడో వాలి.. దానికి భరోసాగా వుండే పావురాన్ని మగదనే నిర్ణయానికి వచ్చారు వాళ్లు.

"మనుషులకంటే నయమేనమ్మా, చాలా అన్యోన్యంగా కాపురం చేస్తున్నాయి. పాపం, అది దూరంగా వాలినా, ఇటే చూస్తూ వుంటుంది" అంది కూతురు.

"బావుందే వాటికి మాత్రం బంధాలుండవంటావా, ఏమిటి" అంది పెద్దావిడ.

తర్వాత కాసేపు ఇద్దరూ ఆ పావురాల జంట రూపలావణ్యాలపై చర్చ మొదలు పెట్టారు. ఈ పావురాలన్నీ ఇలా బూడిద రంగులో వుంటాయేమని సందేహపడ్డారు. సినిమాల్లో చూసినట్టుగా తెల్లని పావురాలైతే ఇంచక్కా ఎంత బావుండునో అని ముచ్చటపడ్డారు.

"ఏమోలే, ఈ పిల్ల ముండలు రెండూ తెల్లవే అవుతాయేమో చూద్దాం" అంది పెద్దావిడ.

"అలా ఎలా అయితాయమ్మా? తల్లి, తండ్రి బూడిదరంగులోనే వున్నాయి కదా?" అంది కూతురు.

"అదీ నిజమే అనుకో.." అని పెద్దావిడ అంటుండగా, మనవరాలు స్కూలు నుంచి వచ్చేసింది.

"ఈ పావురాల గొడవలో పడి దానికి పాలు, స్నాక్స్ రెడీ చెయ్యడం మర్చిపోయా" అంటూ తల్లి హడావిడిగా వంటింట్లోకి వెళ్లిపోయింది.

పిల్ల రావడంతోనే మంచి హుషారుగా వుంది. అది గమనించిన అమ్మమ్మ దాన్ని దగ్గరకు తీసుకుని

"ఏంటే హడావిడి? తెగ సంతోషపడిపోతున్నావ్?" అని అడిగింది.

ఆ పిల్ల వెంటనే "ఏం లేదు, నెక్స్ట్ వీక్ మమ్మల్ని మల్టీప్లెక్స్ కి తీసుకెళ్తున్నారు. మూవీ చూపిస్తారు" అంది ముఖం ఇంత చేసుకుని, కళ్లు తిప్పుకుంటూ.

"అంటే ఏంటే? ఎప్పుడూ మల్టీప్లెక్స్ చూడలేదా, నువ్వు?" అంది తల్లి బోర్నవిటా తీసుకొచ్చి కూతురుకు ఇస్తూ.

"పోనీలేవే, ఫ్రెండ్స్ అందరితో కలిసి వెళుతోంది కదా. అది దాని ఆనందం" అని మనవరాలిని వెనకేసుకొచ్చింది అమ్మమ్మ.

"ఇప్పుడు నేనేమీ కోప్పడలేదులే. ఇది అన్నిటికీ అంతేలే. అస్తమాను స్విగ్గీ నుంచి, జొమాటో నుంచీ ఐస్ క్రీములు, పిజ్జాలు, బర్గర్‌లు, మంచూరియాలు అన్నీ తెప్పిస్తూనే వుంటా. తింటూనే వుంటుంది. కానీ బయటెక్కడైనా ఏ పెళ్లిళ్లలోనో, బర్త్ డే పార్టీల్లోనో పెడుతున్నారంటే.. ఎప్పుడూ తిననంత ఎగ్జయిట్ అయిపోతుంది" అని తల్లికి వివరణ ఇచ్చి, "సరేలే, హండ్రెడో, టూ హండ్రెడో తీసుకెళ్లు. ఫ్రెంచి ఫ్రైసో, పాప్ కార్నో కొనుక్కోవాలి కదా" అంది కాస్త వెటకారంగా కూతురితో.

వెంటనే ఆ పిల్ల పెద్దగా "నో.." అంది.

అమ్మ, అమ్మమ్మా.. ఇద్దరూ ఆశ్చర్యంగా చూశారు.

"టీచర్ అల్రెడీ చెప్పింది. అలా ఏమీ తీసుకురావద్దని. స్నాక్స్ మాత్రమే అలౌడ్. నేను రెండు స్నాక్స్ తీసుకెళ్తా. చిప్స్, పాప్‌కార్న్. అయితే, వాటిని మామూలుగా నేను తీసుకెళ్లే స్నాక్స్ బాక్సుల్లోనే పెట్టుకుని వెళ్తా. కవర్స్ లో తీసుకెళ్తే ఒప్పుకోరు" అని అంది.

పిల్ల ముఖం చూసిన తల్లి మురిసిపోతూ దాని బుగ్గలు పట్టుకుని అటూఇటూ గుంజి "ఈ తెలివితేటలకు ఏమీ తక్కువ లేదు" అని నవ్వింది.

"ఇంతకీ ఎప్పుడు రేపేనా?"అని అడిగింది అమ్మమ్మ.

"నో.. ఈ మంత్ వుంటుంది. మళ్లీ చెబుతారు. మమ్మీకి మెసేజ్ వస్తుంది" అని స్కూల్ యూనిఫామ్ మార్చుకోవడానికి గదిలోకి వెళ్లిపోయింది.

"దీనికి నెమ్మదిగా చదువు మీద శ్రద్ధ తగ్గిపోతోంది. ఎంతసేపూ ఆటలే. లేదంటే యానిమీలు, సినిమాలు" అంది తల్లితో తన కూతురు గురించి.

"పోనీలేవే, ఈ గేటెడ్ కమ్యూనిటీలో పిల్లలూ ఎక్కువే, ఆడుకోవడానికి స్పేసూ ఉంది. అదే చదువుకుంటుందిలే" అందావిడ.

"ఏం చదువుకుంటుందో? మేం చదువుకునేటప్పుడు ఇన్ని ఆటలు ఎరుగుదుమా? ఇప్పుడంటే మనవరాలిని వెనకేసుకు వస్తున్నావుగానీ, మమ్మల్ని అప్పుడు ఎక్కడకీ పంపేదానివే కాదు" అంది.

అది చర్చ కోసమా లేక నిష్ఠూరమా అనేది పెద్దావిడకు అర్థం కాలేదు.

"అప్పుడు పరిస్థితులు వేరు. ఇప్పుడు వేరు.." అని పెద్దావిడ ఇంకా ఏదో అనబోతుండగానే..

"అప్పుడుకంటే, ఇప్పుడు పరిస్థితులే భయంకరంగా వున్నాయి. అప్పట్లో ఎప్పుడైనా విన్నామా, పిల్లల మీద సైతం ఘోరాలు జరిగినట్టు.. తలుచుకుంటేనే వణుకుపుడుతోంది నాకు. ఇది పిల్లతనంతో దూకుడుగా పోతోంది. ఎప్పుడూ బాయిస్‌తో కలిసి అన్ని ఆటలూ ఆడుతుంది. చీకటి పడినా ఇంట్లోకి రాదు. ఏవన్నా అంటే వేలెడంత లేదుగానీ, బోలెడన్ని కోపాలు" అంది తల్లి తన వాదనను బలపరుచుకుంటూ.

పెద్దావిడకు ఏమనడానికి తోచలేదు. కూతురు ఆవేదన తప్పనిపించలేదు.

"అలాని గుంటముండని నోరు మూసుకుని ఇంట్లో పడుండమని అనగలమా?" తనలో తను అనుకుంటున్నట్టు కూతురుతో అంది.

కూతురు ఏదో అనబోయినదల్లా ఆగిపోయింది, అప్పటికే పిల్ల డ్రెస్ మార్చుకుని బయటికి రావడంతో.

అది వాళ్ల మాటలన్నీ వింది. కానీ, ఏమీ విననట్టే బ్యాట్ తీసుకుని బయటకు వెళ్లిపోయింది.

వెంటనే వాళ్లమ్మ పెద్దగా పిలిచింది.. అంటే అరిచింది. పిల్ల వెనక్కు వచ్చింది.

"అంత చిన్న నిక్కర్ వేసుకుని వెళతావేమే? లెగ్గిన్ వేసుకోలేందంటే పేంటేసుకో" అంది.

"ఇవాళ క్రికెట్ ఆడదామని అనుకున్నాం. నిక్కరైతేనే కంఫర్ట్ గా ఉంటుంది" అంది, అలక ముఖం పెట్టి.

ఇంక లాభం లేదని పెద్దవిడ కలుగజేసుకుని "పోనీ జీన్స్ వేసుకోవే. మోకాళ్ల దాకా వుండేది వుంది చూడు, అది" అని గుర్తు చేసింది.

పిల్లకు ఇష్టం లేదు. కానీ, అయిష్టంగా త్రీఫోర్త్ వేసుకుని వెళ్లిపోయింది.

ఒకరోజు సాయంత్రం వారికి ఏవో కిచకిచలు వినిపించాయి. తల్లీకూతుళ్ల ముఖాల్లో నవ్వులు విరబూసాయి. ఇద్దరూ గబగబా బాల్కనీ వైపు వెళ్లారు.

"ఏమైంది? ఏమైంది?" అంటూ పిల్ల కూడా వాళ్ల వెంట పడింది.

పిల్ల అరుపులతో వెళ్తున్న అమ్మమ్మ కాస్తా ఆగి, వెనక్కి తిరిగి నోటి మీద చూపుడు వేలు వేసుకుని సైలెన్స్ అన్నట్టు సైగ చేసింది.

ముగ్గురూ చప్పుడు కాకుండా, బాల్కనీ తలుపు తెరిచారు.

తల్లి పావురం కుండీ అంచు మీద తపతప తడబడుతూ కంగారుపడుతోంది. మెడ తిప్పి వీళ్లని చూసి ఎగిరిపోవాలా వద్దా అనే సందేహంలో పడింది. కానీ, వాళ్లు ఇంకా దగ్గరకు రావడంతో అది ఎగిరి బాల్కనీ బయటున్న విండో షేడ్‌పై వాలింది.

వాళ్లు ఉత్సకతగా వంగుని కుండీలోకి చూశారు. రెండు నల్లటి ముద్దల్లాంటివి కనిపించాయి. పిల్ల అసహ్యంగా ముఖం పెట్టింది. ఇంకో గుడ్డు అలానే వుంది.

తల్లీ కూతుళ్లు కూడా ముఖాలు చూసుకుని తల్లి పావురం వైపు చూశారు.

వెంటనే పెద్దావిడ 'లోపలకు నడవండి' అన్నట్టు సైగ చేసింది.

వాళ్లు కాస్త వెనక్కు తిరిగారో లేదో, తల్లి పావురం వచ్చి కుండీ మీద వాలింది. లోపల నుంచి మళ్లీ కిచకిచలు వినిపించాయి.

పిల్ల మళ్లీ కుండీ వైపు వెళ్లబోయింది. పెద్దవాళ్లిద్దరూ దాన్ని ఆపి లోపలకు తీసుకొచ్చేశారు.

లోపలకు రాగానే "ఏమైంది? నేను చూడకూడదా?" అంది పిల్ల.

"లేదమ్మా, వాళ్ల మమ్మీ ఏదో ఫుడ్ తీసుకొచ్చింది. వాటికి పెట్టుకుంటుంది. మనం వుంటే డిస్టర్బ్ అవుతుంది కదా. అందుకని వచ్చేయమన్నా" అని వివరించింది తల్లి.

"ఏం ఫుడ్?" అని అడిగింది పిల్ల ఉత్సాహంగా.

"ఏమోనే నాకేం తెలుసు. అంతగా కావాలంటే గూగుల చెయ్" అంది మమ్మీ.

"గూగుల్లో బర్డ్స్ అన్నీ పెద్ద పెద్ద ఫిష్‌లను పట్టుకొచ్చి పెడుతుంటాయి మమ్మీ. స్మాల్ బేబీ బర్డ్స్ నోట్లో అంత పెద్ద ఫిష్ పడుతుందా?" అని అడిగింది.

కానీ, పెద్దవాళ్లిద్దరూ దాని మాటలు పట్టించుకోలేదు.

మళ్లీ అదే "మామూలుగా బేబీస్ లవ్లీగా వుండాలి కదా. ఇవేంటి డర్టీగా వున్నాయి?" అని అడిగింది.

"ఏం కాదు, బానే వుంటాయిలే పెద్దయితే" అంది అమ్మమ్మ.

కొద్ది రోజుల పాటు వాళ్ల ముగ్గురికీ అదే కాలక్షేపం. తల్లి పావురం వచ్చిందా, లేదా? పిల్లలకు ఎలా పెడుతోంది? పిల్లలు ఎలా అల్లరి చేస్తున్నాయి? అన్నీ చూస్తూ మురిసిపోతున్నారు. పెద్దావిడైతే తన కాన్పులతో పాటు, తమ బంధువర్గంలోనివారి కాన్పులు, వారికి పుట్టిన పిల్లలు ఎలా వున్నారు వంటి సంగతులన్నీ చెప్పుకొస్తోంది.

"ఆ పావురాలు కూడా స్కూలుకు వెళతాయా?" అని అడిగింది పిల్ల, ఓసారి.

"ఆఁ వెళతాయి. వాటి స్కూలు వేరే వుంటుంది" అంది మమ్మీ.

"అంటే, వాటి కోసం కూడా ఆటో వస్తుందా? వాటికి కూడా స్కూల్లో హోంవర్క్ ఇస్తారా?" అని అడిగింది, కళ్లు తిప్పుకుంటూ.

"నువ్వు ఇలాంటి తిక్క ప్రశ్నలు వేసావంటే.." అని ఆ పిల్లను వాళ్ల మమ్మీ చిన్నగా గిల్లింది.

దానికే ఆ పిల్ల గట్టిగా అరుస్తూ, అమ్మమ్మ ఒళ్లో దూరిపోయి "మమ్మీ కొడుతోంద"ని కంప్లయింట్ చేసింది.

"ఎందుకు కొడుతుంది, కొడితే ఊరుకుంటానా ఏం నేను" అని మనవరాలిని గారం చేసింది పెద్దావిడ.

ఆవిడ చనువుతో ఉత్సహం పొంగుకొచ్చి "మరీ.. పీజిన్ వుంది కదా, అది కూడా దాని బేబీస్‌ని కొడుతుందా?" అని అడిగింది.

పిల్ల ప్రశ్నలకు తల్లీ, కూతుర్లు పగలబడి నవ్వారు.

"పిచ్చి ప్రశ్నలు వేయడం కాదు, తొందరగా రెడీ అయ్యి, బుక్స్ తియ్. హోం వర్క్ చేద్దువుగాని. యూనిట్ టెస్ట్స్ కూడా వున్నాయేమో కదా. కాన్సన్‌ట్రేట్ ఆన్ యువర్ స్టడీస్" అంది మమ్మీ.

"ఎప్పుడూ చదువు, చదువు.. అంటావ్ నువ్వు" అంటూ కాస్త విసుగ్గా పోయి, పుస్తకాల బ్యాగ్ తీసుకుని బలవంతంగా కూర్చుంది.

ఇప్పుడిప్పుడే పావురం పిల్లలు లేచి నిలబడుతున్నాయి. ఇంట్లోని ముగ్గురు ఆడవాళ్లకీ వాటితో తెగ కాలక్షేపం అవుతోంది.

పిల్లయితే "అవి అన్నీ ఒకేలా వున్నాయి గదా, వాటి మమ్మీకి తన బేబీస్ ఏవో ఎలా తెలుస్తుంది?" వంటి ప్రశ్నలను తెగ ఉత్సాహంగా సంధిస్తోంది.

వాటికి పేర్లు పెడతానంటూ ఉబలాటపడుతోంది. వాటిని తాకి ఆ సున్నితత్వాన్ని, తనలోని సున్నితత్వంతో మేళవించుకుని కిలకిలా మురిసిపోతోంది.

ఆఫీసు పనుల హడావిడితో ఆమెకు సరిగా కుదరడంలేదు. పొద్దున్నే వెళ్లేప్పుడు రెండు పిడతల్లో నీళ్లు నింపి పెడుతోంది. తింటాయో, తినవో తెలియకపోయినా కాసిన నూకలు కుండీలో జల్లి వెళుతోంది.

పెద్దావిడకైతే తన పిల్లలనే చూసుకుంటున్నట్టు అనిపించింది. పావురం పిల్లల్లో ఒకటి కాస్త తెల్లగా వుండగా, ఇంకోటి నల్లగా వుంది.

ఆవిడకీ అంతే. పెద్దదయిన కూతురు దబ్బపండులా మిసమిసలాడుతూ వుంటే, కొడుకేమో నలుపు కాదుగానీ, ఛామన ఛాయగా వుంటాడు. చిన్నప్పటి నుంచీ ఎంతో బాధ్యతగా మెలిగేవాడు. ఎప్పుడూ చదువులో వాడే ఫస్ట్. అందుకు తగ్గట్టుగానే పెద్ద దేశంలోని పెద్ద కంపెనీలో పెద్ద జీతం అతడి సొంతమైంది. తెల్లగా మెరిసేపోయే అమ్మాయి వాడికి భార్య, తనకు కోడలు అయ్యింది. వాళ్లిద్దరూ ఈమెనేమీ అనరుగానీ, వాళ్ల ప్రపంచం వాళ్లది. ఎంతసేపు ఉద్యోగాలు, ప్రమోషన్ల గొడవలు.. ఆ మధ్యలోనే పిల్లలూ. ఒకట్రెండు సార్లు అమెరికా పోయొచ్చింది. అక్కడ ఆమెకు చేసే వాళ్లూ లేరు, ఆమెతో చేయించుకునే వాళ్లూ లేరు. అక్కడ వున్న కొద్దీ ఎక్కడలేని విసుగూ వచ్చేది ఆవిడకి. అందుకే ఎక్కువగా కూతురు దగ్గరే వుంటుంది.

కొడుకుతోనూ, కోడలితోనూ, వాళ్ల పిల్లలతోనూ కాస్త హాయిగా గడపగలిగితే ఎంత బావుంటుందని అనిపిస్తుందామెకి. అది ఇంకా తీరని కోరికగానే వుంది.

ఇంతలో బాల్కనీలో ఏదో హడావిడి కావడంతో గబగబా వెళ్లింది. ఎవరో కొంతమంది పైనుంచి జూలాలో దిగుతున్నారు. కొంతమంది పక్కన విండో షేడ్ల పైన నిలబడి ఏవో అందిస్తున్నారు. ఏం జరుగుతోందో ఆమెకు అర్థం కాలేదు.

వెంటనే కూతురుకు ఫోన్ చేసింది.

"ఏమో నాకు మాత్రం ఏం తెలుసు. ఒక్క నిముషం ఆగు. వాట్సప్ గ్రూపులో చూసి చెబుతాను" అంది.

తల్లితో మాట్లాడుతూనే వాట్సప్‌లో చూసి, జరుగుతున్నదేమిటో చెప్పింది.

"ఇన్ని రోజులు ఆగినవాళ్లు ఇంకో రెండు రోజులు ఆగలేరా?" అందావిడ.

ఎప్పటి నుంచో ఇదిగో, అదిగో అంటున్న నెట్ వేసే కార్యక్రమం అప్పుడు మొదలైంది. రెండ్రోజులు ఆగితే ఆ పావురం పిల్లలు బయటకు ఎగిరిపోతాయి. ఈలోగా నెట్ వేసేస్తే తల్లి పావురం లోపలకు రాలేదు, ఈ పిల్ల పావురాలు బయటకు పోలేవు. అదీ పెద్దావిడ ఆదుర్దాకి కారణం.

ఆ రోజు స్కూలు నుంచి వచ్చిన పిల్ల బయట నుంచే "అమ్మమ్మా, అమ్మమ్మా" అని పిలిచింది.

ఏదో పనిలో వున్న ఆమె హడావిడిగా బయటకు వచ్చి "ఏమైందే? అలా అరుస్తున్నావ్, లోపలకు రావా?" అంది.

పిల్ల ఆమె మాటలను పట్టించుకోకుండా "ఇటు చూడు" అంది.

అక్కడ ఓ పక్కన వున్న నెట్‌ను ముఖానికి అడ్డంగా పెట్టుకుని "నేను వలలో చిక్కుకున్నా, అమ్మమ్మా" అంది, నవ్వుతూ.

దాని ముచ్చటకు పెద్దావిడ కూడా నవ్వుతూ "చాల్లే.. ఇక రా లోపలకు" అని మనవరాలిని తీసుకుపోయింది.

ఆ పిల్ల ఇంట్లోకి వచ్చాక, అన్ని గదుల్లోకి వెళ్లి కిటికీల దగ్గర నుంచి నెట్ ఎలా వేసారో, జాగ్రత్తగా గమనించింది. తర్వాత బాల్కనీ దగ్గరకు వచ్చి చూసింది. అటువైపు ఇంకా నెట్ వేయలేదు. పిల్ల హడావిడి చేస్తూ రావడంతో కుండీలోని పావురం పిల్లలు కంగారుగా అటూఇటూ కదిలాయి.

"బేబీస్ చాలా స్పీడ్‌గా పెద్దైపోయాయి, అమ్మమ్మా" అంది పిల్ల.

"అవును. ఇంక ఇవాళో, రేపో ఎగిరిపోతాయనుకుంట" అందావిడ.

"అవునా, అంత తొందరగా వాటికి ఎగిరిపోవడం వస్తుందా? మరి, ఎగురుకుంటూ ఎక్కడకు పోతాయి?" అని అడిగింది.

"వాళ్ల మమ్మీ ఎక్కడైనా చెట్టు మీద మంచి గూడు కట్టి వుంటుంది. ఇవి కూడా అక్కడకే ఎగురుకుంటూ పోయి.. హాయిగా వుంటాయి" అని అందావిడ, మనవరాలిని ముద్దు చేస్తూ.

"చెట్టెక్కడుంది అమ్మమ్మా. చూడు.. ఎక్కడైనా ఒక్కటి కనిపిస్తోందేమో? అన్నీ మనలాంటి అపార్ట్ మెంట్సే. చిన్నచిన్న ఇళ్లున్నాయిగానీ, చెట్లెక్కడాలేవు" అంది.

మనవరాలి మాటలతో అప్పుడే ఈ లోకంలోకి వచ్చినట్టు ఓసారి చుట్టూ చూసింది. కనుచూపు మేర ఎక్కడా ఒక్క చెట్టు కూడా లేదు. అక్కడక్కడ సందుల్లో ఒకటీ అరా వున్నా.. అవి ఇటు మొక్కలూ కాదు, అటు చెట్లూ కాదు. ఆవిడకు కూడా ఉసూరుమనిపించింది.

"పోనీ, మనమే ఏదైనా చేద్దామంటే.. ఈ నెట్ ఒకటి మనకు అడ్డంగా.." అందావిడ నీరసంగా.

"రేపు ఇక్కడ కూడా నెట్ వేసేస్తే మరి బేబీస్ బయటకు ఎలా వెళతాయి? వాళ్ల మమ్మీకి కోపంరాదా?" అని అడిగింది మనవరాలు.

"రెండు రోజులు ఆగమని చెప్పానులే.." అని ఆవిడ ఏదో అంటుండగా కూతురు ఆఫీసు నుంచి వచ్చేసింది.

"బాగా వేసారు కదా నెట్? అసలు పావురాలు లోపలకు రావడానికి వీలు లేకుండా.. మొత్తం పై నుంచి కింద వరకూ భలే వేసారు. కాకపోతే నాకేమనిపించింది తెలుసా?"అని పిల్ల ముఖంలోకి చూస్తూ ఆగింది.

"ఏమనిపించింది మమ్మీ? చెప్పు.. చెప్పు" అని మీద పడింది పిల్ల.

"నేను వస్తుంటే, చాలామంది బాల్కనీల్లో నిలబడి వుంటారు కదా. వాళ్లంతా వలలో చిక్కుకున్నట్టు కనిపించారు. అంటే మనమే వలేసుకుని, మనమే చిక్కుకున్నామేమో అనిపిస్తోంది నాకు" అంది తల్లి.

"అంతేలే.. హాయిగా తలుపులు తెరుచుకుని ఆరుబయట పడుకునే వాళ్లం కాస్తా, ఇప్పుడు తలుపులు బిడాయించుకునే అపార్ట్ మెంట్లలోకి మారలేదు. అలాగే, పక్షులను పట్టుకోవడానికి బదులు, మనకు మనమే వలేసుకుంటున్నాం" అంది పెద్దావిడ.

అప్పుడే వచ్చిన అతను కూడా వాళ్లతో మాటలు కలిపాడు.

"ఎక్కడో చదివాను.. మనం జూకు వెళ్లి జంతువులను చూస్తాం కదా. అవి బోనులో వున్నాయని అనుకుంటాం. కానీ, వాటి వైపు నుంచి చూస్తే మనమే బోనులో వున్నట్టు కనిపిస్తామట. జస్ట్ లైక్ దట్.. ఇప్పుడు పావురాలకు కూడా మనం అలాగే కనిపించొచ్చు. మొత్తానికి ఎన్నో ఏళ్ల నుంచి అనుకుంటున్న పని ఇది. ఇన్నాళ్లకి కుదిరింది. ఏదైనా నలుగురితో కలిసి పని చేయాలంటే కష్టమే" అన్నాడతను.

"మరి బర్డ్స్ ని రాకుండా అడ్డుకుంటుంటే వాటికి కోపం రాదా?" అని వాళ్ల డాడీని అడిగిందా పిల్ల.

"కోపం వస్తే ఏం చేస్తాయే? అన్నీ తెలిసిన మనమే ఏమీ చేయలేకపోతున్నాం. ఈ ఫ్లాట్‌కు వచ్చినప్పటి నుండి అందర్నీ అడుగుతూనే వున్నాం. తలో కొంతా వేసుకుని నెట్ వేసుకుందామని. నో బడీ కమ్ ఫార్వర్డ్. ఆ పావురాల ఈకలు అవీ తుడవడానికి, రెట్టలు అవీ కడగడానికి పనిమనుషులు కూడా ముందుకొచ్చేవారు కాదు. అందరికీ ప్రాబ్లమ్ అర్థమై సమస్య పరిష్కారం అయ్యేసరికి ఇన్నేళ్లు పట్టింది" అన్నాడతడు. ఏదో భారం తొలగిపోయిన భావన ఆ మాటల్లో అటు అత్తగారికీ, ఇటు భార్యకీ అర్థమైంది.

పిల్లకు మాత్రం 'కోపం వచ్చినా ఏం చేయలేవ్' అనే మాటే అర్థమైంది.

"నో డాడీ. యానిమల్స్ కీ, బర్డ్స్ కీ కోపం వస్తే.. వాటికి ఫుల్ పవర్ వచ్చేస్తుంది. అవి చాలా వైలెంట్‌గా బిహేవ్ చేస్తాయ్. జురాసిక్ పార్క్ చూసావు కదా. ఊఁఉఁ.. కింగ్ కాంగ్, గాడ్జిల్లా ఇంకా చాలా వున్నాయ్ డాడీ. స్పైడర్ మాన్, బ్యాట్ మాన్.." అంటూ వేళ్లు లెక్కపెడుతూ చెప్పడం మొదలెట్టింది పిల్ల.

ఆ పిల్ల మాటల్లో లాజిక్ లేకపోయినా, భావం అతడికి అర్థమైంది. అందుకనే సున్నితంగా "మూవీస్‌లో అలా చూపిస్తారుగానీ, రియల్ లైఫ్‌లో నో ఛాన్స్" అంటూ ఇక చాలు అన్నట్లు అక్కడ్నించి లేచాడు.

కానీ పిల్ల వదిలి పెట్టలేదు.

"ఆగు డాడీ, ఓసారి అమ్మమ్మ ఓ స్టోరీ చెప్పింది. అందులో పీజన్స్ అన్నీ కలిసి నెట్‌ను తీసుకుని ఎగిరిపోతాయ్. అంటే వాటికి తెలివీ, బలం వున్నట్టే కదా? మాకు ఒక లెసన్‌లో చెప్పారు పన్స్ అపానే టైమ్.. అంటే ఓల్డ్ డేస్‌లో పీజన్స్ తోనే లెటర్స్ అవీ పంపేవారట కదా?" అని వాదనకు దిగింది.

పిల్లతో వాదనేంటి అనుకున్న అతడు, లేని నవ్వును పులుముకుని "ఓకే పీజన్స్ ఎక్కడికైనా ఎగరేసుకుపోతే హ్యాపీగా వెళ్లిపోదాం. సరేనా? గో.. గో అండ్ స్లీప్" అని వంగుని ముద్దు పెట్టుకున్నాడు.

"దాన్నీవేళ స్కూలు వాళ్లు గాడ్జిల్లా మూవీకి తీసుకెళ్లారు. అందుకే అలా వాదిస్తోంది" అని భర్తకు వివరణ ఇచ్చిందామె.

పెద్దవాళ్లు తన మాటను లెక్కచేయకపోవడంతో అసంతృప్తిగా బెడ్ రూమ్‌లోకి వెళ్లిపోయింది పిల్ల.

పెద్ద వాళ్లు ముగ్గురి హృదయాల్లోనూ నెట్ వేసినందుకు ఓ వైపు సంతోషం, మరోవైపు ఏదో తెలియని అసంతృప్తి దోబూచులాడుతున్నాయి. ఇంతకాలం నెట్ వేయించుకోవాలని అనుకున్నారు. తీరావేసాక, ఏదో తెలీని గిల్టీనెస్ వారిలో చోటు చేసుకుంది. పైకి చెప్పుకోలేకపోతున్నారుగానీ, ఇన్నాళ్లుగా ఏదోమేరకు వారి జీవితాల్లో చోటు దక్కించుకున్న పావురాలకూ, తమకూ మధ్య తెరలేవడంతో వారి మనసులు వలలో పడిన చేపల్లా గిలగిల్లాడుతున్నాయి.

ఆ రాత్రి పిల్లతోసహా అందరూ కలత నిద్రే పోయారు.

వారికి తెలియదు.. కింగ్ కాంగ్, గాడ్జిల్లా, డైనోసార్ లాంటి పేద్ద పేద్ద పావురాలు సిటీలోకి ఎగురుకుంటూ వస్తున్నాయని. ఉక్కులాంటి కాలి గోళ్లతో, బుల్డోజర్‌కంటే పెద్దవైన ముక్కులతో వలలను, వాటిలో చిక్కుకున్న మనుషులతో ఎగరేసుకుపోతాయని.

చిన్నపిల్లకు తెలిసినా, నిద్రపోతుండటంతో చెప్పలేకపోయింది.

అసంతృప్తితో నలిగిపోతున్నవారిని అసహజమైన కలలు సేదదీర్చడం సహజమే కదా!

# పార్వతీపురంలో నో యాక్సిడెంట్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సైసింహాచలం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతిపురం మండలం వెంకంపేట గ్రామంలో శనివారం ఎస్ఐ సింహాసనం ఆధ్వర్యంలో ప్రతి.శనివారం నో యాక్సిడెంట్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు ఎస్సై సింహాచలం మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి శనివారం నో యాక్సిడెంట్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు అలాగే అధిక లోడుతో వెళుతున్న ఆటోలు మోటార్ వెహికల్ వాహనాలను ఆపి డ్రైవర్లకు సూచన చేశారు అలాగే ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పించారు తాగి వాహనాలు నడపరాదని అధిక లోడు ప్రయాణం చేయడం వలన యాక్సిడెంట్లు అవుతాయని అన్నారు లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే అటువంటివారిని కఠిన చర్యలు ఉంటాయని ప్రయాణకులకు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ సింహాచలం తన సిబ్బంది పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం పురపాలక సంఘం 17 & 16 వార్డుల పరిధిలో గల బంగారమ్మ కాలనీ బాలగొడవ ప్రధాన రహదారి మార్గంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అలజింగి జోగారావు పాల్గొని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలతో కలిసి ఘనంగా శంఖుస్థాపన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, వైసీపీ సీనియర్ నాయకులు గోళ్ళు, పద్మావతి, ఏం తవిటి నాయుడు, బి రాజు, చీకటి నారాయణ, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్ కు వ్యతిరేకముగా బిజెపి ధర్నా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ దేశాల నుంచి ఖ్యాతిని అందుకుంటున్న మోడీ సత్తాను ఓర్వ లేక పాకిస్తాన్ విదేశాంగ వ్యవహారాల మంత్రి ఖిలావల్ భుట్టో జర్దారీ ప్రధాని మోడీని బిన్ లాడెన్ తో పోల్చడాని నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. దేశ వ్యాప్త నిరసన లో భాగముగా అనకాపల్లిలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యములో ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భముగా పలువురు నాయకులు మాట్లాడుతూ పాకిస్థాన్ తీరును ఎండకట్టారు. హిందువులపై ముస్లిం దేశ నాయకుల అక్కసును విమర్శించారు. భుట్టో దిస్తి బొమ్మను ఊరేగించి చెప్పులతో కొట్టారు.

ఇంఛార్జి ప్రకాష్ రెడ్డి, కిసాన్ మార్చ జోనల్ ఇంఛార్జి రవిరాజ్, ప్రధాన కార్యదర్శులు పరమేశ్వర రావు, చదరం నాగేశ్వర రావు, జిల్లా ఎస్సీ మార్చ అధ్యక్షులు కొండ బాబు మాస్టర్, అసెంబ్లీ కన్వీనర్ కర్రి రామకృష్ణ, జిల్లా నాయకులు సాయిరాం, వుడా రమేష్, న్యాయవాది, బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ కె. సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్షకు అనుమతులు ఇవ్వాలి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** జవహర్లాల్ నెహ్రూ రామ్ కి కార్యాలయం, ఎస్ ఈ జెడ్ కూడలి వద్ద ఈనెల 27 నుంచి మండల వైకాపా మాజీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు ఫార్మాసిటీలో స్థానికులకు ఉపాధి వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం రిలే నిరాహార దీక్షలు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ సిఐ పెద్దిరెడ్డి ఈశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొద్ధపు శ్రీను కంచిపాటి భాస్కర్ రావు, శ్రీను, అప్పలరాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణం, శ్రేయస్సు, సేవాలో ప్రధాన భూమిక పింఛను దారుదే

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో అఖిల భారత పింఛను దారుల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పింఛను దారులు సంఘంకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేతులు మీదుగా నూతనంగా నిర్మించిన పెన్షనర్స్ భవనం మొదటి అంతస్తు ఘనంగా ప్రారంభము చేసారు.పార్వతిపురం మన్యం జిల్లా కేంద్రంలో గల రైతు బజారు ప్రక్కన ఉన్నటువంటి పింఛనుదారుల భవనంలో శనివారం ఉదయం నిర్వహించిన అఖిలభారత పింఛన్దారుల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొనడం జరిగినది. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి పింఛన దారుల సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు తదితరులు అందరు ఘనంగా స్వాగతం పలికి ఎమ్మెల్యే కి పుష్ప గుచ్చాలు అందజేశారు.అనంతరం పింఛన్దారులతో కలిసి ఎమ్మెల్యే మొదటి అంతస్తులో నూతనంగా నిర్మించినటువంటి సమావేశ మందిరంను ఘనంగా ప్రారంభము చేసి వారికి అంకితం చేయడం జరిగినది. అనంతరం కార్యక్రమం ప్రారంభం చేసే ముందుగా మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించి పింఛన్దారుల సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, పలువురు పెద్దలు కార్యక్రమమున ఉద్దేశించి మాట్లాడడం జరిగినది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పింఛన్దారులందరికీ కూడా ఉద్యోగాల నుంచి విరమనే తప్ప సమాజ నిర్మాణ బాధ్యతలు, సమాజ శ్రేయస్సు కోరే సేవా కార్యక్రమాల నుంచి విరమణ అనేది ఎప్పటికీ ఉండదని ఆయా కార్యక్రమాలులో కూడా ప్రధాన భూమిక పోషించాల్సిన బాధ్యత కూడా పింఛన్దారులపైనే కలదు అని ఈ సందర్భంగా తెలియజేస్తూ అందరికీ కూడా మరొకసారి తన తరఫున అఖిల భారత పింఛను దారుల దినోత్సవ శుభాకాంక్షలు పేరు పేరునా తెలియజేస్తున్నానని తెలిపారు.పింఛన్దారుల శ్రేయస్సు కోరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అదేవిధంగా తన తరఫున కూడా పార్వతీపురం నియోజకవర్గంలో గల పింఛన్దారులు ఎవరికి ఏ సమస్య వచ్చిన తాను అండగా ఉండాలని ఎప్పుడూ ఏ సమయంలో అయినా పిలిచిన పలుకుతానని అభయమిస్తూ ఈ భవనంలో మొదటి అంతస్తులో నూతనంగా నిర్మించినటువంటి సమావేశమందరం కొరకు తన వంతుగా ఆర్థిక సహాయం కూడా చేయడం జరిగిందని అదే కాకుండా ఈ భవనం



ప్రాంగణం కూడా చక్కదిద్ది బాగా అభివృద్ధి చేసేందుకు తన పరంగానూ ప్రభుత్వ పరంగాను సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాము అని సభాముఖంగా వారికి హామీ ఇచ్చారు.తమ ఆహ్వానం నుంచి కార్యక్రమానికి ఎన్ని పనులు ఉన్నా సరే వీలు చేసుకుని మరి విచ్చేసిన ఎమ్మెల్యే కి పింఛన్దారులు అందరు కలిసి మెమొంటో అందజేసి దుస్సాలువాలతో ఘనంగా సత్కరించి గౌరవించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, పింఛదారుల సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, పింఛన్దారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అమ్మ ఎప్పటికీ అనాధ కాదు కాకూడదు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** నిరాశ్రయుల వసతి గృహాన్ని ఆకస్మికంగా పరిశీలించి ఆశ్రయం పొందుతున్న నిర్భాగ్యులు, అభాగ్యుల పరిస్థితులను స్వయానా వారిని అడిగి తెలుసుకొని వారికి తాను కూడా అండగా ఉంతాను అని అభయమిచ్చి దైర్యాన్ని కల్పించినఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గల రైతుబజారికి ఎదురుగా ఉన్నటువంటి నిరాశ్రయుల వసతి గృహంలో తల దాచుకుంటున్న ఎంతోమంది నిర్భాగ్యులు, నిరాదారులైన పేదవారి జీవిత పరిస్థితులను చూసి చలించిపోయిన స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు శ్రీకాకుళం జిల్లా నుంచి వచ్చి ఇక్కడ ఆశ్రయం పొందుతున్న ఓ మామ్మను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించి క్షేమ సమాచారం అడిగి తెలుసుకుని ఇక్కడ అన్ని సదుపాయాలు బాగున్నాయా, సమయానికి భోజనం, మందులు అన్నీ ఇస్తున్నారా లేదా అని అడిగి మరీ తెలుసుకుని మామ్మ తనకి వచ్చిన ఈ పరిస్థితికి గల కారణాలను మనసులో దాగి ఉన్న ఆవేదనని అంతా ఎమ్మెల్యే ముందు తెలుపగా వోపికగా ఆలకించిన ఎమ్మెల్యే ఓదార్చి నీకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఇక్కడ చూసుకోవడం జరుగుతుందని మానసికంగా ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నించాలని అప్పుడే అన్ని సద్దుమణి ఈ శేష జీవితం సుఖంగా సాగుతుందని ఎమ్మెల్యే తెలిపి వారిని వాదార్చి మామ్మకు అక్కడ ఉన్న నిరాశ్రయులకు పళ్ళు అలానే కొంతమేర ఆర్థిక సాయం చేయడం జరిగినది. అలానే ఏ ఒక్కరికి ఎటువంటి సమస్య రాకుండా చూసుకోవాలని నిరాశ్రయుల భవనంలో సేవలందిస్తున్న సిబ్బందికి సుచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 14వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) 14.వ.రాష్ట్ర మహాసభలు ఈనెల 20,21,22.వ.తేదీల్లో అనంతపురం నగరంలో జరుగునని కార్మికులందరు ఈ మహాసభలను జయప్రదం చేయాలని పార్వతీపురం అధ్యక్షులు సి హెచ్ సింహాచలం కోరారు.శుక్రవారం మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి ఐ టి యు ) అధ్యక్షుల సింహాచలం ఆధ్వర్యంలో వర్కర్స్ బంగారు రవి,మామిడి శివ,రాజేష్ సత్తిరాజు, లక్ష్మి, పుణ్యవతి, మాధవ, పరిమినెంటు వర్కర్ సింహాచలంతో కలిసి 14.వ. రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి అని కరపత్రం విడుదల చేసారు. ఈ సందర్భంగా సింహాచలం మాట్లాడుతూ కరోనా కష్టకాలంలోనూ వరదల్లోనూ ప్రజలకు అన్ని రకాల సేవలు అందించమని ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చామని కానీ ఈనాటి వరకు మా సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు అందులో భాగంగా రాష్ట్ర మహాసభల్లో మా సమస్యలపై చర్చించి భవిష్యత్తు నిర్ణయాలు చేస్తామని అన్నారు.

# ఈనెల 19న వేణుగోపాలునికి విశేష కళ్యాణం



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలో ధనుర్మాస వేడుకలు మరియు మాస కల్యాణ మహోత్సవం పురస్కరించుకుని ఈనెల 19వ తారీకు సోమవారం ఉదయం స్వామివారికి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు అర్చకులు విజయ జనార్ధనాచార్యులు కార్యనిర్వాహణాధికారి సిహెచ్ వి రమణమూర్తి తెలిపారు.

ధనుర్మాస వేడుకలు సందర్భంగా స్వామివారిని విశేష పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# రేషన్ సరుకులు అంటే ఒక్క బియ్యమేనా...?



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రేషన్ సరుకులు అంటే ఒక్క బియ్యం ఇవ్వటమేనా...? అని జనసేన పార్టీ నాయకులు ప్రశ్నించారు. శనివారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని డిఎస్ఓ, డిఎం సివిల్ సప్లై అధికారులను జనసేన పార్టీ జిల్లా నాయకులు చెందక అనిల్ కుమార్, రెడ్డి కరుణ, వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు, నెయ్యిగాపుల సురేష్, సిరిపరపు గౌరీ శంకర్ తదితరులు కలిసి చౌక ధరల డిపోల ద్వారా ప్రజలకు సరఫరా చేస్తున్న రేషన్ సరుకులు గురించి దాన్యం కొనుగోలులో రైతులు పడుతున్న ఇబ్బందులు గురించి చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ సరుకులు అంటే కేవలం ఒక్క బియ్యమే ఇస్తున్నారని, పప్పు, ఉప్పు, పంచదార ఆయిల్, చింతపండు కారం పసుపు తదితర నిత్యవసర సరుకులు ఇవ్వరా...? అని ప్రశ్నించారు. కనీసం పండగ పూటైనా పేదవారికి ఇవ్వాలన్నారు. పెరిగిన నిత్యవసర సరుకుల ధరలతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. సౌకధరల డిపోల ద్వారా ఇంటికి కావలసిన నిత్యవసర సరుకులు సరఫరా చేయాలన్నారు. అలాగే రైతులు ధాన్యం అమ్ముదామని కల్లాల్లో నిట్టలు వేసుకొని ఎదురు చూస్తున్నారన్నారు. లారీలు రాక, గోని సంచులు అందక పేమెంట్ రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆయా సమస్యలు లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా దళారులు, మిల్లర్ల దోపిడీ లేకుండా చూడాలన్నారు. అలాగే సీతానగరం మండలం రైతుల ధాన్యం భామిని ప్రాంతంలో ఉన్న మిల్లుకు పంపించడం సరికాదన్నారు. మిల్లర్లు తమ గ్యారెంటీ ఇవ్వటంలో ఆలస్యం చేస్తే ఏమైనా చర్యలు తీసుకున్నారా...? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. రేషన్ సరుకుల్లో నిత్యవసర సరుకులు కనీసం పండగ పూటైనా ఇవ్వాలని కోరారు. దీనికి స్పందించిన అధికారులు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# పాకిస్థాన్‌లో ఎంపీగా పనిచేసిన హిందువు దివ్యారాం



పాకిస్తాన్ లో కొన్నాళ్ళు ఎంపీగా పనిచేసిన హిందువు ఇప్పుడు హర్యానా లో ఇప్పుడు వేరు చేనక్కాయలు అమ్ముకుంటున్నాడు అని మీకు ఎంతమందికి తెలుసు ...?

ఈ ఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి పేరు దివ్యారాం ఈయనకి 74 సంవత్సరాలు . ఈయన బెనజీర్ భుట్టో కాలం లో కొన్నాళ్ళు మైనారిటి కోటాలో ఎంపీగా పనిచేసాడు . ఈయన ఎంపీగా పదవి అనుభవించిన కొంతకాలానికే లోకల్ లో ఉండే మౌలానాలు తన కుటుంబంలో ఉండే పాపని కిడ్నాప్ చేసి ఎంపీ పదవి వదులుకుంటేగాని అమ్మాయిని తిరిగి పంపించమని చెప్పారు . దీనితో పాకిస్తాన్ సుప్రీమ్ కోర్టును ఆశ్రయించాడు దివ్యారాం . ఆ కోర్టు లో ఉన్న జడ్జి వాళ్ళతో కాంప్రమైజ్ చేసుకోమని లేదా ఇస్లాం మతం పుచ్చుకోమని చెప్పేసి కేసు కొట్టివేసాడు .

దానితో 10 ఎకరాల భూమిని అమ్మేసి ఇండియాలో స్థిరపడిపోదాం అని నిర్ణయించుకొన్నాడు . కాని అక్కడ ముస్లిముల కారణంగా భూమిని అమ్మడం కుదరలేదు సరికదా పైపెచ్చు ఆ భూమిని కూడా దౌర్జన్యంగా అక్రమించేసుకున్నారు . 2000 వ సంవత్సరంలో హరిద్వార్ కు వెళ్తున్నా అని టూరిస్ట్ వీసా తీసుకొని కుటుంబ సభ్యులతో సహా ఇండియా వచ్చి ఉండిపోయాడు .

అఖరికి హర్యానా రాష్ట్రం లో ఫతెహ పూర్ జిల్లా లో ఒక గ్రామంలో వేరు చనక్కాయల వ్యాపారం చేసుకుంటున్నారు.

# గాలి సొంత పార్టీ కళ్యాణ రాజ్య ప్రగతి పక్ష

**అమరావతి:** కర్ణాటక మైనింగ్ కింగ్ గాలి జనార్ధన్ రెడ్డి కొత్త రాజకీయ పార్టీకి ఈసీకి దరఖాస్తు చేయడం సంచలనమైంది. ఓవైపు జగన్ తో అత్యంత సన్నిహిత సంబంధాలున్న 'గాలి' వైసీపీకి అనుబంధంగా కర్ణాటకలో కొనసాగుతారన్న చర్చ సాగుతోంది. వైసీపీ కూడా కర్ణాటకలో విస్తరణ దిశగా కసరత్తు చేస్తోందని సమాచారం. ఇక ఇటీవలే బీఆర్ఎస్ పెట్టిన కేసీఆర్ కూడా కర్ణాటకలో పోటీపై క్లారిటీతో ఉన్నారు. దీంతో గాలిని ముందు పెట్టి కేసీఆర్ ఏమైనా చక్రం తిప్పుతున్నారా? అన్న అనుమానాలు కలుగుతున్నాయి. గాలి కొత్త పార్టీ ఏర్పాటు రాజకీయంగా ఆసక్తి రేపుతోంది.కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు మాజీ మంత్రి గాలి జనార్ధన రెడ్డి తన సొంత పార్టీ ' కళ్యాణ రాజ్య ప్రగతి పక్ష'ను ప్రారంభించనున్నట్లు తేలడంతో కర్ణాటకలో సందడి నెలకొంది. పార్టీ గుర్తు రిజిష్టర్ కోసం ఆయన ప్రస్తుతం న్యూఢిల్లీలో ఉన్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. తిరిగి రాగానే తన రాజకీయ కొత్త పార్టీని ప్రకటించేందుకు కొప్పల్ జిల్లాలోని గంగావతిలో మెగా ర్యాలీ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. అయితే కొత్త పార్టీ పెట్టే విషయమై ఇప్పటి వరకు 'గాలి' ఎలాంటి ప్రకటన చేయలేదు.జనార్ధన్ రెడ్డి గంగావతి నుంచి ఆయన భార్య



అరుణారెడ్డి గడగ్ జిల్లా నుంచి పోటీ చేస్తారని భావిస్తున్నారు. కాంగ్రెస్ బీజేపీల నుంచి అసంతృప్తిగా ఉన్న నేతలను తమ పార్టీకి మద్దతిచ్చి ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆహ్వానించాలని ఆయన యోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆయన పార్టీ కనీసం 25 నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తుందని వారు తెలిపారు. "గాలికి 10కి పైగా అసెంబ్లీ స్థానాల్లో బలమైన కోట ఉంది. చాలా సీట్లు గెలుచుకునే సామర్థ్యం ఉంది" అని అతని అనుచరుడు చెప్పారు.

బళ్లారి విజయనగరం కొప్పల్ రాయచూర్ యాదగిరి బీదర్ జిల్లాల్లో గాలి జనార్ధన్ రెడ్డికి భారీ సంఖ్యలో మద్దతుదారులు ఉన్నారు. గత కొన్నేళ్ళుగా రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయన.. పోటీ చేసేందుకు అనుమతించాలంటూ ఇటీవల బీజేపీని సంప్రదించగా ఎలాంటి స్పందన రాలేదని సమాచారం.రెడ్డి తన పార్టీని ప్రారంభిస్తే బిజెపి తన ఓట్ల వాటా ఓట్లను కోల్పోయే అవకాశం ఉన్నందున కమలం పార్టీ చాలా ఆందోళన చెందుతుంది. 2013లో బి.ఎస్. యడియూరప్ప బిజెపిని విడిచిపెట్టి కర్ణాటక జనతా పార్టీని వీడినప్పుడు గాలి జనార్ధన్ రెడ్డి సోదరులు ప్రస్తుత మంత్రి బి. శ్రీరాములు సహాయంతో బి.ఎస్.ఆర్. కాంగ్రెస్ని స్థాపించినప్పుడు కమలం పార్టీ ఇదే పరిస్థితిని ఎదుర్కొంది. ఆ ఏడాది జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్కు ఇది లాభదాయకంగా మారింది.అయితే బీజేపీకి చెందిన బళ్లారి ఎమ్మెల్యే జనార్ధనరెడ్డి సోదరుడు జి సోమశేఖర రెడ్డి కొత్త పార్టీ పెట్టే ప్రసక్తే లేదని కొట్టిపారేశారు. నా సోదరుడు బీజేపీని వీడడు కొత్త పార్టీ పెట్టడు అని క్లారిటీ ఇచ్చారు.రెడ్డి కొత్త పార్టీ పెట్టకపోవచ్చని అయితే బీజేపీపై ఒత్తిడి తెచ్చి ఆ పార్టీ నుంచి మళ్లీ పోటీ చేసేందుకు అనుమతించేందుకే ఈ వార్తలను ప్రచారం చేస్తున్నారని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. "గాలి జనార్ధన్ రెడ్డి ఆశ్చర్యాలకు ప్రసిద్ధి. కొత్త పార్టీని రెడ్డి ధృవీకరించకపోతే ఏమీ చెప్పలేము "అని ఆయన సన్నిహితులు తెలిపారు.మరి గాలి కొత్త పార్టీ వెనుక జగన్ ఉన్నారా? కొత్తగా జాతీయ రాజకీయాల్లోకి వచ్చిన కేసీఆర్ ఉన్నారా? లేక బీజేపీపై కోపంతో ఇదంతా ఆయన చేస్తున్నారా? అన్నదానిపై క్లారిటీ రావాల్సి ఉంది.

# జంతర్‌మంతర్ వద్ద అమరావతి రైతుల ధర్నా



ఏపీ రాజధానిగా అమరావతినే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆ ప్రాంత రైతులు దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన చేపట్టారు.దిల్లీ: ఏపీ రాజధానిగా అమరావతినే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆ ప్రాంత రైతులు దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన చేపట్టారు. తమ ఉద్యమాన్ని ప్రారంభించి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా దేశ రాజధానిలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రైతుల నిర్ణయించారు. దీనిలో భాగంగా 'ధరణికోట నుంచి ఎర్రకోట' పేరుతో ప్రత్యేక రైలులో దిల్లీ చేరుకున్న రైతులు.. ఇవాళ జంతర్‌మంతర్ వద్ద ధర్నాకు దిగారు.

రైతుల నిరసనకు తెదేపా, కాంగ్రెస్, జనసేన, సీపీఐ నేతలు మద్దతు పలికారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, తెదేపా ఎంపీలు గల్లా జయదేవ్, రామ్మోహన్‌నాయుడు, ఏఐసీసీ కార్యదర్శి జేడీ శీలం, ఏపీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, వైకాపా ఎంపీ రఘురామకృష్ణరాజు, తెదేపా మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, జనసేన నేత హరిప్రసాద్ తదితరులు సంఘీభావం తెలిపారు.

పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో రేపు, ఎల్లుండి వివిధ పార్టీల నేతలను అమరావతి రైతులు కలవనున్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు.. అమరావతి ప్రాంత రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని వారికి వివరించనున్నారు. సోమవారం రామ్‌లీలా మైదానంలో జరిగే భారతీయ కిసాన్ సంఘ్ ర్యాలీలో రైతులు పాల్గొననున్నారు. భారతీయ కిసాన్ సంఘ్ అమరావతి రైతు ఉద్యమాన్ని తమ సమావేశంలో ప్రత్యేక అజెండాగా చేర్చింది.

# మంచిర్యాల జిల్లాలో ఘోరం
# ఒకే ఇంట్లో ఆరుగురి సజీవ దహనం



**మందమర్రి పట్టణం:** మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం ఘోరం జరిగింది. వెంకటాపూర్ పంచాయతీలోని వుడిపెల్లిలోని ఓ ఇంట్లో ఆరుగురు సజీవదహనమయ్యారు. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతిచెందిన వారిలో మాసు శివయ్య(50), ఆయన భార్య మాసు పద్మ(45), పద్మ అక్క కుమార్తె మౌనిక (25), మరో ఇద్దరు చిన్నారులతో పాటు సింగరేణి ఉద్యోగి శాంతయ్య(50) ఉన్నారు. కోటపల్లి మండలంలోని కొండంపేట గ్రామానికి చెందిన మౌనిక రెండు రోజుల క్రితమే పద్మ వాళ్లింటికి వచ్చారు. డీసీపీ అఖిల్ మహాజన్, సీఐ ప్రమోదరావు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మంత్రి బొత్స రివర్స్ సమాధానం



ఉపాధ్యాయుల బదిలీలపై మంత్రి బొత్స సత్యానారాయణ వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి. నిన్న ఉపాధ్యాయ సంఘాలతో జరిగిన సమావేశంలో బదిలీలపై మంత్రి రివర్స్‌లో సమాధానం ఇచ్చారు.విజయవాడ: ఉపాధ్యాయుల బదిలీలపై మంత్రి బొత్స సత్యానారాయణ వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి. నిన్న ఉపాధ్యాయ సంఘాలతో జరిగిన సమావేశంలో బదిలీలపై మంత్రి రివర్స్‌లో సమాధానం ఇచ్చారు. సిఫార్సులు చేసినవారిలో మీరు కూడా ఉన్నారంటూ మీడియా ప్రతినిధులను ఎదురు ప్రశ్నించారు. తాము ఎప్పుడు సిఫారసు చేశామనడంతో మంత్రి నాలుక కరచుకున్నారు. 'మీరంటే మీరు కాదు మీ మిత్రులే అడిగారంటూ' సమాధానం దాటవేశారు. కేవలం 140 మందిని కోరుకున్న చోటుకు బదిలీ చేస్తే.. 14వేల మందిని బదిలీ చేసినట్లు చెబుతున్నారని అన్నారు.

బదిలీలన్ని అవకతవకలు లేకుండా సక్రమంగా జరుగుతాయని, ఎలాంటి ప్రలోభాలు, తప్పులు గానీ జరగవని మంత్రి బొత్స స్పష్టం చేశారు. అలాంటివి ఏమైనా జరిగితే వెంటనే తెలియపరిస్తే సరిదిద్దుతామని ఉపాధ్యాయ సంఘాలకు చెప్పామన్నారు. ఎలాంటి అవకతవకలకు పాల్పడిన అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పానని.. అందుకు ఉపాధ్యాయ సంఘాలు ఒప్పుకున్నాయని మంత్రి బొత్స తెలిపారు.

# నాటక, సినీ రంగ ప్రముఖులు చాట్ల శ్రీరాములు వర్ధంతి (డిసెంబర్ 18)



చాట్ల శ్రీరాములు తెలుగు నాటకరంగ నిపుణుడు, సినిమా నటుడు.

శ్రీరాములు గడ్డి అచ్చయ్య, అచ్చమ్మ దంపతులకు 1931 డిసెంబరు 5 తేదీన బెజవాడలో జన్మించారు. పన్నెండు సంవత్సరాల వయసులో విజయవాడలో దేశిరాజు రామారావు దర్శకత్వంలో ప్రదర్శించిన 'మేవాడు పతనం' అనే హిందీ నాటకంలో ఓ బాలుని పాత్ర ద్వారా రంగస్థల ప్రవేశం చేశారు . బి.కాం. చదువుతున్న రోజుల్లో నటుడు కావాలన్న కాంక్ష, నాటకం పట్ల ఉత్సాహాన్ని పెంచుకొన్నారు . చివరి సంవత్సరంలో ఉన్నప్పుడు విశాఖపట్నంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు నిర్వహించే అభ్యుదయ నాటక ఉత్సవాల్లో ఎస్.ఆర్.ఆర్. కళాశాల పక్షాన 'మాస్టర్జీ' నాటకాన్ని ప్రదర్శించారు. అందులో శ్రీరాములు ఉత్తమ నటుడిగా బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు .

13 సంవత్సరాల వయసులో తన మేనమామ కుమార్తె ఆదిలక్ష్మితో 1944, ఏప్రిల్ 16న వివాహం జరిగింది.ఈ దంపతులకు ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కుమారులు.

గొల్లపూడి మారుతీరావు వ్రాసిన 'లావాలో ఎర్ర గులాబీ' నాటకాన్ని చాట్ల దర్శకత్వం బంగారానికి తావి అబ్బడం లాంటిదని ఎందరో విమర్శకులు ప్రశంసించారు.

చాట్ల. ఆనాటి ప్రముఖ నటుడు కె. వెంకటేశ్వరరావుతో కలిసి 'కాళరాత్రి' అనే నాటకానికి దర్శకత్వం వహించాడు. కొర్రపాటి గంగాధరరావు రచించిన 'విషకుంభాలు', 'డిటెక్టివ్', 'భవబంధాలు', 'తెలుగు కోసం' మొదలైన నాటకాల్లో ప్రధాన పాత్రలు పోషించారు.

ఆంధ్ర నాటక కళా పరిషత్తు నుండి రెండు సార్లు ఉత్తమ నటుడి అవార్డు పొందారు.

1954 ప్రాంతంలో రస సమాఖ్య ప్రదర్శించిన 'దొంగవీరుడు', 'మాస్టర్జీ' మొదలైన నాటకాలకు పన్నెండు బహుమతులు అందుకున్నారు

ఈయన ఆంగ్లంలో ఎం.ఎ. లిటరేచర్, బ్రిటీష్ డ్రామా లీగ్ నుండి నటన దర్శకత్వంలో సర్టిఫికెట్ పొందారు .1956లో భారతీయ రైల్వే శాఖలో టిక్కెట్ కలెక్టర్‌గా ఉద్యోగ ప్రస్థానం మొదలైంది. పబ్లిక్ ఎడ్రసింగ్ సిస్టములో బొంబాయి ఆకాశవాణిలో శిక్షణ పొందారు. చాట్ల 1976లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి వైస్ ఛాన్సలర్ ఎం.ఆర్. అప్పారావు కోరికపై స్టేజీ డైరెక్టర్ ఉద్యోగంలోకి ప్రవేశించారు . నాటకరంగంలో ఎన్నో ప్రయోగాలకు అదే నాంది అయింది. మధు ఫిల్మ్ ఇనిస్టిట్యూట్‌కు ప్రధానాచార్యుడుగానూ, వివిధ కళాసంస్థల్లో సభ్యుడుగానూ వ్యవహరించారు . దాదాపు వందకు పైగా నాటకాలలో నటించి, దర్శకత్వం వహించారు . చాట్ల నటించిన నాటకాలలో 'మరో మొహంజోదారో' చాలా ప్రసిద్ధి చెందింది. తెలుగు చలన చిత్ర పరిశ్రమలోని వెంకటేశ్, నాగార్జున, రామ్ లాంటి అనేక మంది నటీనటులకు నటనలో శిక్షణ ఇచ్చారు .

ఆధునిక తెలుగు నాటకరంగ చరిత్రలో కృత్తివెంటి నాగేశ్వరరావు, ధర్మవరం రామకృష్ణమాచార్యులు, బళ్ళారి రాఘవ, అబ్బూరి రామకృష్ణారావు, డాక్టర్ గరికపాటి రాజారావు, ఎ.ఆర్. కృష్ణ, కె. వెంకటేశ్వర రావు వంటి హేమాహేమీల జాబితాలో చాట్ల శ్రీరాములు పేరు కూడా కలిసిందంటే ఆయన నటనలో, దర్శకత్వంలో చేసిన అజరామరమైన కృషి, మేధస్సు రంగస్థలానికి నిలువెత్తు దర్పణం. దర్శకత్వంలో ఆయన చాలా ప్రయోగాలు చేశారు .

అనేక విశ్వవిద్యాలయాలు తమ రంగస్థల శాఖకు అధిపతిగా నియమించాయి. ఉమ్మడి రాష్ట్రంలోని తెలుగు విశ్వవిద్యాలయం, ఆంధ్రా విశ్వవిద్యాలయం, ఉస్మానియా విశ్వవిద్యాలయం వంటి కళాశాలలో సుమారు 26 సంవత్సరాలపాటు నాటకరంగ ప్రొఫెసర్ గా విధులు నిర్వహించారు. లండన్ లోని బ్రిటీష్ డ్రామా లీగ్ లో 1970లో నాటక ప్రయోక్తగా, ఆచార్యునిగా శిక్షణ పొందారు.

ఆయనను తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ బిరుదుతో సత్కరించింది.

ఎన్టీఆర్ రంగస్థల పురస్కారం: ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులు చాట్ల శ్రీరాములును 2009 సంవత్సరానికి గానూ ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఖమ్మంలో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ నంది నాటకోత్సవాల ముగింపు సందర్భంగా ఈ అవార్డును ఆయనకు రాష్ట్ర సమాచార, సినిమాటోగ్రఫీ మంత్రి డాక్టర్ గీతారెడ్డి అందజేశారు. ప్రభుత్వ సత్కారంతో పాటు ప్రత్యేక జ్ఞాపిక, రూ.లక్ష నగదు అందజేశారు.

2003లో తంగిరాల కృష్ణప్రసాద్ స్మారక అవార్డు అందుకున్నారు . శ్రీరాములు 2015, డిసెంబర్ 18 న మృతి చెందారు.

**డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్**
**9490833108.**

# ఒడిశా నుంచి లారీలో 300 కాటన్‌ల అక్రమ మద్యం మద్యం పట్టివేత..!

హైదరాబాద్/హయత్‌నగర్: కొన్ని నెలలుగా గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్న నకిలీ, అక్రమ మద్యాన్ని ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. దీని విలువ సుమారు రూ. 1 కోటి ఉంటుందని తెలిసింది. నకిలీ, అక్రమ మద్యం కేసు వివరాలను వెల్లడించడానికి ఎక్సైజ్ పోలీసులు నిరాకరించారు. ఇప్పటికే నకిలీ, అక్రమ మద్యాన్ని విక్రయిస్తున్న పలువురు నిందితులను జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం పోలీసులు అదుపులోనికి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. వీరి ద్వారా పూర్తి వివరాలను కూపీ లాగుతున్నట్లు సమాచారం. రెండు రోజుల క్రితమే ఎక్సైజ్ పోలీసులు ఇబ్రహీంపట్నం, హయత్‌నగర్‌తోపాటు చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగారం గ్రామాల్లో నిర్వహిస్తున్న బెల్టు షాపులపై దాడి చేసి నకిలీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.

పక్క రాష్ట్రం నుంచి..

గుర్తు తెలియని వ్యక్తులు కొందరు ఒడిశా రాష్ట్రం నుంచి ఒక లారీలో 300 కాటన్‌ల మద్యాన్ని తీసుకువచ్చి హయత్‌నగర్ రేడియో స్టేషన్ సమీపంలో ఓ రేకుల గదిలో డంపు చేసినట్లు తెలిసింది. ఎక్సైజ్ అధికారులు, వినియోగదారులు గుర్తించకుండా తెలంగాణ ప్రభుత్వ ఎక్సైజ్ స్టిక్కర్లను బాటిళ్లకు అంటించి బెల్టుషాపులకు సరఫరా చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం, చౌటుప్పల్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాలలోని బెల్టు షాపులను ఎంచుకుని విక్రయిస్తున్నట్లు సమాచారం. యాచారం మండలంలోని మంతని గౌరెల్లిలో ఓ మద్యం ప్రియుడు నకిలీ మద్యాన్ని గుర్తించి ఎక్సైజ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కూపీ లాగారు. దీంతో అసలు విషయం బయట పడింది. బాటిళ్లకు అంటించిన నకిలీ స్టిక్కర్‌లు స్కాన్ కాకపోవడంతో అవి కూడా నకిలీవని తేలడంతో జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రంగంలోకి దిగారు.

యాచారంలోని బెల్టు షాపు నిర్వాహకుడి ద్వారా అసలు వ్యక్తిని హయత్‌నగర్‌లో పట్టుకున్నట్లు తెలిసింది. రెండు రోజులుగా హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం ఎక్సైజ్ పోలీసులు చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగారం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, యాచారం మండలాలలో అక్రమ, నకిలీ మద్యాన్ని స్వాధీనం చేసుకుని పలువురిని అదుపులోనికి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. హయత్‌నగర్‌లో డంపు చేసిన మద్యాన్ని కూడా ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. నకిలీ, అక్రమ మద్యం డంపు వెనుక బడా మద్యం వ్యాపారులు ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

# విశాఖలో ప్రారంభమైన ఐబీసీ ఆల్ట్ హ్యాక్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దేశంలోని ప్రముఖ బ్లాక్‌చైన్, వెబ్ 3.0 ఎడ్యుకేషన్ సంస్థ ఐబీసీ మీడియా తమ ఆల్ట్ హ్యాక్ వైజాగ్ ఎడిషన్‌ను ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అత్యాధునిక సాంకేతికతలు, బ్లాక్‌చైన్, వెబ్ 3.0 వంటి అంశాలలో పరిశ్రమ ధోరణి తెలుసుకోవడం, తగిన అవకాశాలు కల్పించడంతో పాటు ఫంక్షనల్, టెక్నాలజీ అంశాలలో తగిన శిక్షణ కూడా అందిస్తుంది. ఇందులో విజేతలుగా నిలిచిన బృందాలు రూ. 10 లక్షలతోపాటు ప్రైజ్ టూల్‌కు పోటీపడతారు. అలాగే, వచ్చే ఏడాది జనవరిలో జరిగే అంతర్జాతీయ బ్లాక్‌చైన్ కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభిస్తుంది.

పొల్కాడాట్ (ఐబీసీ మీడియా హెడ్‌లైన్ స్పాన్సర్)నుంచి వెబ్ 3.0 నిపుణులతో శిక్షణ అందించడంతో పాటు పాల్గొన్న అభ్యర్థులకు రిసోర్స్ భాగస్వాములు అయిన టెక్‌మహీంద్రా వంటి సంస్థల నుంచి తమ ఆలోచనలను మెరుగుపరుచుకునే అవకాశం కల్పిస్తారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ (%ఞూ×ూూ%), టెక్ మహీంద్రా మద్దతు అందిస్తున్నాయి.

గాయత్రి విద్యా పరిషత్ అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, నాస్కామ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఐవోటీ అండ్ ఏఐ డైరెక్టర్ కల్యాణ్ మంగళంపల్లి, ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ జాయింట్ డైరెక్టర్ లావణ్య చిమట తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రొఫెసర్ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. వెబ్ 3.0ని భారతీయ విద్యార్థుల చెంతకు తీసుకొచ్చేందుకు ఐబీసీ మీడియా చేస్తున్నకృషిని అభినందించారు.

కాగా, ఈ హైబ్రిడ్ ఈవెంట్ ఈ నెల 23 వరకు కొనసాగుతుంది. ఐబీసీ మీడియా ఫౌండర్, సీఈఓ అభిషేక్ పిట్టి మాట్లాడుతూ..

ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం అయినందుకు సంతోషంగా ఉందన్నారు. ఐబీసీ మీడియాకు సంబంధించి ఈ శిక్షణా కార్యక్రమం ఉచిత విద్య, సర్టిఫికేషన్‌ను పొందేందుకు విద్యార్థులకు అపూర్వ అవకాశంగా నిలుస్తుందన్నారు. అదే సమయంలో అగ్రగామి మెంటార్ల నుంచి తగిన మార్గనిర్దేశనం లభిస్తుందన్నారు. దీనివల్ల ప్రాజెక్ట్ అనుభవం, వెబ్ 3.0 సాంకేతికతలపై చక్కటి అనుభవమూ కలిగుతుందని, తద్వారా పరిశ్రమ అవసరాలు తీర్చగల ప్రొఫెషనల్స్‌గా మారుతారని అన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన ఆల్ట్ హ్యాక్‌లో ప్రత్యక్షంగా 300 మంది, ఆన్‌లైన్ ద్వారా 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో 1300 వెబ్ 3.0 ఆలోచనలు రూపుదిద్దుకున్నాయి.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్ లను లబ్ధిదారుని ఇంటికి వెళ్లి అందజేసిన డిప్యూటీ సీఎం బూడి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దేవరాపల్లి మండలం, మామిడిపల్లి గ్రామానికి చెందిన ఎంపిటిసి పంచాడ సింహాచలం నాయుడు బోన్ టిబి అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందారు. దీని నిమిత్తం అయిన ఖర్చును వివరాలుతో సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసుకోగా డిప్యూటీ సీఎం ప్రత్యేక చొరవతో సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్లి ఈ మేరకు సింహాచలం నాయుడుకి వైద్యానికి అయిన 4,94,000/- లక్షల రూపాయల పూర్తి నగదు మంజూరు చేశారు. ఈ చెక్ ను సింహాచలం నాయుడు ఇంటికి ఉప ముఖ్యమంత్రి స్వయంగా వెళ్లి అందజేశారు.

## మాడుగుల నియోజకవర్గ పరిధిలో 16.2 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఆర్ అండ్ బి అధికారులతో మాడుగుల నియోజకవర్గ పరిధిలోని రోడ్ల ప్రత్యేక మరమ్మతులకు సంబందించి 12 రకాల పనులను, 83 కి.మీ మేర 16.2 కోట్ల రూపాయల పనులకు సంబంధించి జిల్లా స్థాయి ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష సమావేశం తారువ లోని ఉపముఖ్యమంత్రి కార్యాలయంలో జరిగింది.

ఈ సమావేశంలో 57 పిరియాడికల్ మెయింట్నేన్స్ పనులపై అధికారులకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు పలు సూచనలు చేసారు. ఈ సమావేశం లో ఈ ఈ రమేష్, డీ ఈ ధనుంజయ్ మండలలా జేఈ లు పాల్గొన్నారు.

## పోలీసులకు సవాల్ గా మారుతున్న వరుస దొంగతనాలు

**చీడికాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా చోడవరం పట్టణంలో గుని శెట్టి వారి వీధి లక్ష్మి థియేటర్ పక్కన దొగ గదీష్, దేవి కుటుంబ సభ్యులతో లక్ష్మివారం విజయవాడ కనక దుర్గమ్మ దర్శనానికి వెళ్లే తిరిగి వచ్చిన క్రమంలో ఇంటి తలుపులు తీసి ఉండడంతో ఇంట్లో ఉన్న నగదు బంగారు ఆభరణాలు చోరీ గురైందని, చోడవరం పట్టణ పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదు చేశారు.

ఈ మధ్యకాలంలోనే ఇల్లు నిర్మించుకుందామని కొంత డబ్బు కాంట్రాక్టర్కు తొలి విడత ఇచ్చి ఉన్నారు.

ఆ బంగారం ఆభరణాలు తాకట్టు పెట్టి ఇల్లు కట్టుకుందామనే పనిలో ఉన్నారు కాగా విజయవాడ కనకదుర్గ మొక్కు తీర్చుకుందామని వెళ్లారు ఈ క్రమంలోనే ఈ చోరీ జరిగింది.

20 తులాల వెండి ..ఏడు తులాల బంగారం చోరీకి గురైనట్లు చోడవరం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## అగనంపూడి టోల్గేట్ వద్ద ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి




**పరవాడ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 79 వ వార్డు అగనంపూడి టోల్గేట్ వద్ద ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమము పల్లా శ్రీనివాస్ విశాఖపట్నం పార్లమెంట్ అధ్యక్షులు గాజువాక నియోజవర్గ ఇంచార్జ్ పల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ 2019లో కోర్టులో కేసు వేసి టోల్గేట్ ముగించడం జరిగినది. కానీ ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మామూళ్ళ కు ఆశపడి మరలా టోల్గేట్ ప్రారంభించారు దీనివలన రవాణా వాహనాల ద్వారా నిత్యవసర వస్తువుల రేట్లు విపరీతంగా పెరిగాయని కేజీహెచ్ హాస్పిటల్ కి కలెక్టర్ ఆఫీసు గానీ వేరే వేరే పనులకు ఆర్టీసీ బస్సు మీద ప్రయాణం చేసే ప్రయాణికులకు ఒక్కంటికి ఐదు రూపాయలు చొప్పున టోల్గేట్ రుసుము వసూలు చేస్తున్నారని రోడ్డును జీవీఎంసీ అభివృద్ధి చేస్తే ఎన్ హెచ్ 16 వాళ్ళ పెత్తనం ఏమిటని ఆయన ప్రశ్నించారు . ప్రజలపై పడుతున్న రకరకాల టోల్గేట్ చార్జీలు పడకుండా వెంటనే టోల్గేట్ను తొలగించాలని ఇదేమి కర్మ మన రాష్ట్రానికి మన జిల్లాకి అని ఆయన ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో 79 వార్డ్ కార్పొరేటర్ రౌతు శ్రీనివాస. 88 వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ 79 85 వార్డు అధ్యక్షులు కర్రీ దేసింద్ర ,మచ్చ శివకుమార్. జిల్లా కార్యదర్శి గంతకొరు అప్పారావు , సీనియర్ నాయకులు కరణం సత్య రావు , జిల్లా యువత నాయకులు మొల్లి పెంటిరాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులపై 42 వేల కోట్ల భారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి 2020-21లో విద్యుత్ చార్జీలు స్లాబులు మార్చి ప్రజలపై భారం వేశారని దీని ప్రకారం కొత్త స్లాబ్ లో నిర్ణయించారని అంతే కాకుండా సరాసరి వినియోగం ఆధారంగా ఉన్న కేటగిరేజేషన్ ను రద్దుచేసి నెలవారి వాడకం ఆధారంగా కేటగిరీని నిర్ణయించే కొత్త విధానాన్ని2020-21ను తీసుకొచ్చారని ఈ రెండు విధానం ద్వారా వినియోగదారుడిపై ప్రత్యేకించి పేద విలువ మధ్యతరగతి వినియోదారులపై మోయలేని భారం వేసి 42 వేల కోట్లు ప్రజల నెత్తిన వేసి సామాన్య మధ్యతరగతి ప్రజలు నడ్డి విరిచారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసిపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

ప్రభుత్వం కేటగిరి ఏ -75 యూనిట్లు కేటగిరి బి76-225 కేటగిరి సి 226 నుండి ఆపైన నిర్ణయించి వినియోగదారుల నుండి చార్జీలు వసూలు చేస్తున్నారని మరల 2022-23 ఈ ఆర్ సి ఆర్డర్ ప్రకారం మూడు కేటగిరీలను రద్దు చేశారని ప్రతిరోజు వినియోగదారులు ఒక ఫ్యాను లైటు ఉపయోగిస్తే 70 యూనిట్లకు పైగా ఖర్చు అవుతుందని కానీ రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా 50 యూనిట్లు వరకు ఉన్న కేటగిరీని 30 యూనిట్లు కి కుదించి పేద ప్రజలపై పెనుబారం మోపారని వైసీపీ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం మని చెబుతూ పెత్తందారులకు కొమ్ముకాస్తున్నారని 400 యూనిట్లు పైబడి వినియోగించే సంపన్న వర్గాలకు 6% పెంచి 125 యూనిట్ల లోపు ఉండే పేద మధ్యతరగతి వారిపై 57% పెంచారని నాగ జగదీష్ వివరించారు. ప్రభుత్వం మార్కెట్లో తక్కువ ధరకు కరెంటు కొని అధిక ధరకు ప్రజలకు సరఫరా చేస్తున్నాయని నష్టాలకు ఆస్కారం ఎక్కడ ఉందని వైసీపీ ప్రభుత్వాన్ని నాగ జగదీష్ నిలదీశారు. డిస్కములు తమ ఏ ఆర్ ఆర్ లో విద్యుత్ కొనుగోలు ధరను 4.65గా పేర్కొన్నాయని గత ఏడాది 4.24 అంటే 41 పైసలు అధికంగా ఉందని ప్రచార నష్టాలు తగ్గించుకుంటున్నాయని డిస్కములు ప్రచారం చేస్తున్నాయని నాగ జగదీష్ అన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటివరకు పెంచిన డీటెయిల్స్1. 500 యూనిట్లు దాటితే 90 పైసలు చొప్పున 1300 కోట్లు2. స్లాబులు పెంచి1500 కోట్లు 3. కిలోవాటుకు ? 10 రూపాయలు పెంచినందుకు 2600 కోట్లలు 4. ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ 5.సర్దుబాటు ట్రూ ఆఫ్ చార్జీలు ? 2542 కోట్లు 6. సర్దుబాటు చార్జీలు ? 3669 కోట్లు 7. గృహ విద్యుత్ చార్జీలు పెంపుమరియు సర్దుబాటు చార్జీలు 4300 మొత్తం 16,611 కోట్లు మరియు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అప్పులు 26,261 కోట్లు ఇప్పటివరకు జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై వేసిన భారం మొత్తం 42,872 కోట్లు సంక్షేమ ముసుగులో వైసిపి ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుందని తగిన రీతిలో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని బంగాళాఖాతంలో కలపడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని నాగ జగదీష్ హెచ్చరించారు . తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఐదు సంవత్సరాలు కాలంలో కరెంటు చార్జీలు పెంచలేదని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేశారని విద్యుత్ కోతలు లేకుండా 24 గంటలు సరఫరా చేశారని వాస్త పరిస్థితులు ప్రజలు ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నారని జగన్ రెడ్డి మాయలు గారడీలను గుర్తించారని నాగ జగదీష్ అన్నారు. విలేకరుల సమావేశంలో సమావేశములో మాడుగుల ఇంచార్జ్ పివిజి కుమార్ మాడుగుల పరిశీలకులు రాష్ట్ర తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి లోగడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర విద్యార్థుల సదస్సు విజయవంతం చేయాలి



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** విద్యా, ఉపాధి రంగాలపై విశాఖపట్నంలో డిసెంబర్ 22వ తేదీన జరిగే ఉత్తరాంధ్ర విద్యార్థుల సదస్సును "విజయవంతం చేయాలని చోడ వరంలో బస్సు కాంప్లెక్స్ వద్ద PDSO అధ్వ ర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ జిల్లా నాయకులు సియ్యాద్రి. రుద్రి మాట్లాడుతూ ఈ క్రింది డిమాండ్ల కొరకు విద్యార్థులు పోరాడవలసిన అవసరం ఉందని చెప్పారు.

జాతీయ విద్యా విధానం 2020ను రద్దు చేయాలి.

విలీనాల పేరుతో జరుగుతున్న పాఠశాలల మూసివేతను ఆపాలి.

వైజాగ్ స్టీల్ ప్లాంట్ మరియు ఇతర ప్రభుత్వరంగ పరిశ్రమల ప్రయివేటీకరణను విరమించుకోవాలి.

కేంద్రంలో ఖాళీగా ఉన్న 30 లక్షల పోస్టులకు, రాష్ట్రంలోని 2 లక్షల 30 వేల పోస్టులకు తక్షణమే నోటిఫికేషన్. వ్యవసాయాధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలి. మూసివేసిన చక్కెర, జూట్, ఫెర్రో-ఎల్లాయిస్ తదితర పరిశ్రమలను తెరిపించాలి.

పెండింగ్లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన నిధులను, సంక్షేమ హాస్టళ్ల బకాయిలను విడుదల చేయాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలి.

విశ్వవిద్యాలయాల్లో రెగ్యులర్ ప్రాతిపదికన విద్యార్థులకు సరిపడా సీట్లు కేటాయించాలి. రద్దు చేసిన సోషల్ సైన్సెస్ కోర్సులను తిరిగి పునరుద్ధరించాలి.

కొత్తగా తీసుకువస్తున్న ఫేషియల్ రికగ్నిషన్ యాప్ని నిలిపివేయాలి.

ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలోని అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలి. ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్ట్ & ఔట్ సోర్సింగ్ ఫ్యాకల్టీని పర్మినెంట్ చేయాలి.

రాష్ట్రంలో విద్యార్థులకు సరిపడా ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలి. అద్దె భవనాల్లో నడుస్తున్న కళాశాలలకు సొంత భవనాలు కేటాయించాలి.

డిగ్రీ వరకు తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలి! 12. గిరిజన ప్రాంతాల్లో సమగ్రమైన పాఠశాల, కళాశాల వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

గిరిజన ప్రాంతాల్లో సమగ్రమైన పాఠశాల, కళాశాల వ్యవస్థను ఏర్పాటు చేయాలి!

ఈ కార్యక్రమంలో PDSO నాయకులు M. సన్యాసాయ్య, S. లోవ రాజు, A.మౌనిక, నాగేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవిశ్వవిద్యాలయం నిర్వహణ మండలి గౌరవ సభ్యురాలుగా ఎంపీ సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదావరి జిల్లా వెంకటరామన్నగూడెంలోని డాక్టర్.వై. ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం నిర్వహణ మండలి గౌరవ సభ్యురాలు గా అనకాపల్లి ఎంపీ డాక్టర్ శ్రీమతి సత్య వతమ్మ ఎంపికయ్యారు. ఈ మేరకు వైఎస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయ ఛాన్సలర్ ఉత్తర్వులను జారీ చేశారు. డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం దేశంలోనే రెండవది. హార్టికల్చర్‌కు సంబంధించిన బోధన, పరిశోధన మరియు విస్తరణ కార్యకలాపాలను నిర్వహించడానికి 2007 సంవత్సరంలో స్థాపించబడిన ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయం ఇది. వైయస్సార్ హార్టికల్చరల్ యూనివర్సిటీ అనేది మానవ వనరుల అభివృద్ధి (హెచ్ ఆర్ డి), వ్యవసాయ సమాజ అవసరాలను తీర్చడానికి సాంకేతికత ఉత్పత్తి మరియు వ్యాప్తిలో పాలుపంచుకున్న విశ్వవిద్యాలయం. ఈ సందర్భముగా ఎంపీ సత్యవతి మాట్లాడుతూ తనను కూడా ఒక సభ్యురాలు గా ఎంపిక చేసినందుకుగాను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు.

## 26న వంగవీటి మోహన రంగా వర్ధంతి సభకు మా సంపూర్ణ మద్దతు



**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** రాధా రంగా రాయల్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదే బాలాజీ ఆధ్వర్యంలో ఈనెల 26న జరగబోయే వంగవీటి మోహన్ రంగ వర్ధంతి సభలో కుల మతాలకు అతీతంగా పాల్గొని మా సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎస్సీ ఎస్టీ మైనార్టీ సభ్యులు సంఘీభావం తెలియజేశారు ఈ మేరకు నరసింహ నగర్ లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో పోస్టర్ మరియు ఆహ్వాన పత్రిక ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వంగవీటి మోహన రంగ ఒక కులానికి మతానికి సంబంధించిన వ్యక్తి కాదని ఆయన అన్ని వర్గాల వారికి కూడా సామాజిక సేవ అందించారని అందుకోసం తమంత ఆయన ఆరాధిస్తున్నామని పేర్కొన్నారు ఎదుటి వారికి కష్టమని చెబితే వెంటనే దాన్ని తీర్చే వరకు నిద్రపోయేవారు కాదని తెలిపారు కనుక అలాంటి వ్యక్తికి పద్ధతి సభకు అన్ని వర్గాలు వారు మతాలవారు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమం కమిటీ ప్రతినిధులు గోరపల్లి గోవింద్, గుడివాడ ప్రభాకర్, తెలగారెడ్డి శ్రీనివాస్, మహమ్మద్ ఆసిన్, జియోకాన్, పి గంగారత్నం, పలిశెట్టి అప్పన్న ,డాక్టర్ రామకృష్ణ కీర్తి, సుబ్బు, గోపి కళ్యాణ్ రాంబో కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## సింహగిరిపై ఘనంగా ధనుర్మాసోత్సవాలు ప్రారంభం





**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** సిరులొలికించే సింహాద్రి నాథుడు ఆలయంలో శుక్రవారం సాయంత్రం ధనుర్మాస ఉత్సవాలు అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. సింహాద్రినాథుడు, శ్రీదేవి భూదేవి ఉత్సవ మూర్తుల ప్రతినిధిగా గోవిందరాజ స్వామిని ఆలయ కళ్యాణ మండపంలో ఆసీనులు చేసి విశేష పూజలు, పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింహాద్రి నాథుడు, గోదాదేవి అమ్మవారి తిరువీధి వైభవంగా జరిపించారు.

అనంతరం గోదాదేవి సన్నిధిలో అర్చక వర్గాలు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు జరిపించారు.

సరిగ్గా శుభముహూర్తాన జే గంట మోగించి నెలగంటకు శ్రీకారం చుట్టారు. ఆలయ రాజగోపురం లో ఈ కార్య క్రమం వేద మంత్రాలు, మృదు మధుర మంగళ వాయిద్యాల నడుమ ధనుర్మాస ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి స్థానా చార్యులు టిపి రాజగోపాల్ పురోహితుడు కరి సీతారామాచార్యులు ప్రధాన అర్చకులు ఇరగవరపు వెంకట రమణాచార్యులు, గొడవర్తి శ్రీనివాసాచార్యులు వేద పండితులు ,అధ్యాపకులు, పూజలు నిర్వహించారు. సహాయ కార్య నిర్వహణ అధికారి నరసింహారాజు పర్యవేక్షకులు పిల్ల శ్రీనివాసరావు ఆలయ ధర్మకర్తలు గంట్ల శ్రీనుబాబు దినేష్ రాజ్ నెల గంట కార్యక్రమంలో పాల్గొని స్వామి ,అమ్మవారిని దర్శించుకున్నారు.. నేటినుంచి ఇక సింహగిరిపై దనుర్మాస సందడి నెలకొంది.



## కాకినాడ అపోలో హాస్పిటల్స్ నందు అరుదైన కిడ్నీ మార్పిడి చికిత్స

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** తూర్పుగోదావరి జిల్లాలో ప్రముఖ మరియు తలమానికం అయిన అపోలో హాస్పిటల్ కాకినాడ నందు డిసెంబర్ 8వ తారీఖు గురువారం కిడ్నీ ఆపరేషన్ పూర్తి హాస్పిటల్ స్థానిక డాక్టర్స్‌తోనే జరిగిందని తెలియజేయుటకు సంతోషించుచున్నాము.

ఈ ఆపరేషన్ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ డా॥ పి. రవీంద్ర, ఎం.డి., డి.ఎం. మరియు ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డా॥ జి.వి. రావు, (యు.ఎస్.ఎ. రిటర్న్) గారు, డా॥ సిహెచ్. కరుణాకరరెడ్డి, ఎం.ఎస్.ఎం.సి.హెచ్. యూరాలజిస్ట్ డా॥ జె. మణికంత, యూరాలజిస్ట్, అనాస్థీషియా డా॥ శర్మిష్ట పాణిగ్రాహి, ఎం.డి. అనాస్థీషియా, డా॥ ప్రగడ నాగేశ్వరరావు, ఎం.డి., డి.ఎం., ఈ అరుదైన శస్త్రచికిత్స మరియు పూర్తిగా అపోలో హాస్పిటల్ డాక్టర్స్ బృందంచే నిర్వహించడం జరిగిందని తెలియజేయుటకు సంతోషించుచున్నాము.

ఈ ప్రెస్‌మీట్ నందు వివరాలు తెలియజేస్తూ శ్రీ ఐ.వి. రమణ గారు, సీనియర్ జి.ఎం., పేషెంటు శ్రీ మిరియాల పెంటారావు గారు 36 సంవత్సరాలు రాజవొమ్మంగి నందు పోలీసు కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారని గత ఆరు నెలలుగా కిడ్నీ చెడిపోయి డయాలాసిస్‌తో ఇబ్బందులు పడుతున్నారని తెలియజేసారు. మిరియాల పెంటారావుకి కిడ్నీ వారి తల్లి శ్రీమతి మిరియాల బాపనమ్మ 68 సంవత్సరాలు కిడ్నీ దానం చేయగా ఆమె కుమారుడు మిరియాల పెంటారావు గారికి అమర్చడం జరిగిందని తెలియచేసారు.

నెఫ్రాలజిస్ట్ డా॥ రవీంద్ర గారు మాట్లాడుతూ ఆరు నెలల క్రితం ఈ పేషెంటు పెంటారావు చాలా ఎక్టివ్‌గా ఉండే పేషెంటు చురుగ్గా క్రీడల్లో పాల్గొనే వ్యక్తి అకస్మాత్తుగా బరువు మరియు ఆకలి తగ్గటం, అధిక బి.పి.తో అపోలో హాస్పిటల్ నందు నన్ను సంప్రదించడం జరిగిందని పరీక్షలు చేయగా అతనికి మూత్రపిండాలు రెండు పనిచేయడం లేదని గమనించాము కిడ్నీ పనితీరు సంబంధించిన క్రియాటినైన్ టెస్ట్ నందు అతి ఎక్కువగా (14.2) ఉండడంతో అతి త్వరగా హిమో డయాలిసిస్ చేసి పేషెంటును స్టెబిలైజ్ చేయడం జరిగింది. డయాలిసిస్ చేయించుకున్న సమయంలో పూర్తిగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ వలన అవగాహన, దాని ఉపయోగాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ ఆపరేషన్ కొరకు పేషెంటును మరియు పేషెంటు తల్లిని డా॥ జి.వి. రావు గారికి రిఫర్ చేయడం జరిగింది. పరీక్షలు చేసి తల్లి మిరియాల బాపనమ్మ యొక్క కిడ్నీ మ్యాచ్ అవుతుందని నిర్ధారించి, కిడ్నీ మార్పిడి ఆపరేషన్ అపోలో డాక్టర్సుతో విజయవంతంగా పూర్తి చేసామని, డిస్చార్జి చేసే సమయానికి 1.4 క్రియాటిన్‌నైతో డిస్చార్జి చేయడం జరిగిందని తెలియజేసారు. 15వ తారీఖున నార్మల్ కిడ్నీ ఫంక్షన్‌తో డిస్చార్జి చేసేమని డా॥ పి. రవీంద్ర గారు తెలియజేసారు.

ఈ సందర్భంగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డా॥ జి.వి. రావు గారు మాట్లాడుతూ... రక్త పరీక్షలు ఇమేజింగ్ పరీక్షలు చేసిన తరువాత కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ కొరకు ఈ నెల 7వ తారీఖున అపోలో హాస్పిటల్ నందు అడ్మిట్ చేసి, 8వ తేదీన కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీ నిర్వహించడం జరిగిందని, తరువాత రోజు స్టెబిలైజ్ చేసి ఐ.సి.యు. నుండి వార్డుకు మార్చడం జరిగింది. కిడ్నీదాత తల్లి శ్రీమతి బాపనమ్మకు ఎటువంటి ఇబ్బందులు లేకపోవడంతో 11వ తారీఖున ఇంటికి పంపించడం జరిగింది. పేషెంటు శ్రీ మిరియాల పెంటారావును 15వ తారీఖున కిడ్నీ పేరామీటర్స్ పూర్తి సాధారణ స్థితికి వచ్చిన తరువాత ఎటువంటి ఇబ్బందులు లేవని నిర్ధారించి డిస్చార్జి చేయడం జరిగిందని డా॥ జి.వి. రావు గారు తెలియజేసారు.


**దక్షిణ మధ్య రైల్వే**

దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

**ఇ- వేలం నోటీస్ నెం. : బిజెడ్‌ఎ-10-2022-23, తేది : 16-12-2022**

PUB/0000

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్ వారు పద్దెనిమిది సంవత్సరములు వయస్సు పై బడిన భారత జాతీయుల నుండి మరియు కంపెనీలు/ఫరమ్‌ల నుండి పార్కింగ్ స్టాండ్ కాంట్రాక్టులు, పే అండ్ యూజ్ టాయిలెట్ కాంట్రాక్టులు & ఎస్‌ఎఫ్‌ఆర్ కాంట్రాక్టులను డివిజన్ మొత్తంపై ప్రధానం చేసేందుకు ఐఆర్‌ఈపీఎస్ మాడ్యూల్ www.ireps.gov.in నందలి "ఈ-ఆక్షన్ లీజింగ్" ద్వారా ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

| కాంట్రాక్టు తరహా | వేలం యందు ప్రధానం చేయనున్న లాట్‌ల సంఖ్య | వేలం షెడ్యూల్ తేది మరియు తెరచు సమయం |
|---|---|---|
| పార్కింగ్ స్టాండ్ కాంట్రాక్టులు | గోదావరి, రాజమండ్రి, కావలి, భీమవరం జంక్షన్ & కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ల వద్ద ఐదు పార్కింగ్ స్టాండ్ కాంట్రాక్టులు | 23-12-2022 గం. 11:00లకు |
| వేగన్ క్లీనింగ్ కాంట్రాక్టు | బిఓఎక్స్‌ఎన్ వ్యాగన్ క్లీనింగ్ కాంట్రాక్టు | 26-12-2022 గం. 11:00లకు |
| పే అండ్ యూజ్ టాయ్‌లెట్ కాంట్రాక్టులు | ఎన్‌డిడి, జివిఎన్, బివిఆర్‌ఎం, బిజెడ్‌ఎ, జిడివి, ఎస్‌కెఎం, సిసిటి & టిఇఎల్ రైల్వే స్టేషన్ల వద్ద పే అండ్ యూజ్ టాయిలెట్ల కాంట్రాక్టులు. | 31-12-2022 గం. 11:00లకు |

1. ఈ-వేలం యందు పాల్గొను బిడ్డరు డిజిటల్ సిగ్నేచర్‌ను పొందియుండుట బాధ్యతగా భావించవలెను.
2. ఐఆర్‌ఈపీఎస్ నందలి ఈ-వేలం లీజింగ్ మాడ్యుల్‌తో అనుసంధానం అయ్యేలా బిడ్డరు ఎస్‌బీఐలో కరెంట్ అకౌంట్ కలిగి ఉండవలెను.
3. ఈ-వేలం యందు పాల్గొనుటకు వన్‌టైమ్ ఆన్‌లైన్ సెల్ఫ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. తద్వారా భారతీయ రైల్వేల యొక్క ఏ డివిజన్ యందు ఈ-వేలంలో పాల్గొనుటకు ఎటువంటి భౌగోళిక ఆటంకములు ఉండవు.
4. పైన తెలుపబడిన ఈ-వేలం తేదీలలోని టైమ్ స్లాట్లు (www.ireps.gov.in) ఐఆర్‌ఈపీఎస్ దరఖాస్తు నందలి ఈ-వేలం లీజింగ్ మాడ్యూల్ యందు కలవు. దయచేసి వాటిని గమనించి తదనుగుణంగా వేలంలో పాల్గొనవలెను.

ఐఆర్‌ఈపీఎస్ పోర్టల్ ద్వారా ఈ-వేలం యందు ఏవైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే వాటికి రైల్వే అధికార వర్గం ఎటువంటి బాధ్యత వహించదు. బిడ్డర్లు ఐఆర్‌ఈపీఎస్ (www.ireps.gov.in) లో చూపబడిన దరఖాస్తు నందలి హోం పేజ బార్ యందు ఎడమ వైపు నేవిగేషన్ బార్‌లో లెర్నింగ్ సెంటర్ లింక్ ద్వారా పూర్తిగా వివరములు తెలుసుకొని మరియు అర్థం చేసుకొని ఈ-వేలం విధానం తెలుసుకొని పాల్గొనవలెను.

A1485 ఎస్ఆర్.డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ.


## 18 న విశాఖలో సినీ, డిజిటల్ ఫిలిం మేకింగ్ లో ఫ్రీ సెమినార్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సినీ రంగంతో పాటు, డిజిటల్ రంగంలో అభ్యున్నతి సాధించాలి అనుకునే వారి కోసం ఈ నెల 18 వ తేదీ ఆదివారం విశాఖనగరంలోని ఉచిత సెమినార్ నిర్వహిస్తున్నట్టు తెలుగు సినిమా రచయితల సంఘం కోశాధికారి డా. సి. నటరాజ మూర్తి తెలియచేసారు. శనివారం విశాఖ వచ్చిన ఆయన ఈ సదస్సు వివరాలను మీడియా కు తెలియచేసారు. ఈ సెమినార్ ఇప్పుడికే శ్రీకాకుళం లో నిర్వహించామని, మంచి స్పందన లభించిన్నారు.

ఈ ఉచిత సెమినార్ ఈ నెల 18 వ తేదీ ఆదివారం విశాఖనగరంలోని హెచ్ బి కొలని లాస్ట్ బస్ స్టాప్ దగ్గర గల బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరుగుతుందన్నారు.

సినీరంగంలో ప్రవేశించాలంటే ఎంతో కృషి ఉండాలని, అయితే టెక్నికల్ రంగంలో కూడా పరిజ్ఞానం ఉంటె ఫిలిం ఇండస్ట్రీ లో అవకాశాలు సులభం గా వస్తాయన్నారు. అలాంటి ఆసక్తి ఉన్న ఔత్సాహికులకు సినీ, డిజిటల్ ఫిలిం మేకింగ్ లో శిక్షణ కోసం ఉచిత సెమినార్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం చే గుర్తింపు పొందిన ఏకైక సంస్థ షాఫ్ట్ అకాడెమి (ఫిలిం ఇండస్ట్రీ తో ప్రత్యక్షంగా అనుబంధం ఉన్న సంస్థ ఇది) తో కలిసి సంయుక్తంగా ఈ ఉచిత సెమినార్ నిర్వహిస్తున్నారు.లి

ఈ ఉచిత సెమినార్ లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవడం కోసం ఈ 81436 69695 నెంబర్ ను సంప్రదించవలసి ఉంటుంది.

సినీ రంగంలోకి ప్రవేశించేందుకు అవసరమైన శిక్షణ తో పాటు, కొన్ని ప్రాజెక్ట్ లలో అవకాశం కల్పించే ఛాన్స్ ఉంటుంది. పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ నుంచి గుర్తింపబడిన ఈ షాఫ్ట్ అకాడమీ ద్వారా డిప్లమా, సర్టిఫికెట్ , డిప్లమా, ఇంటర్మీడియట్, డిగ్రీ కోర్సులు కూడా నిర్వహిస్తున్నట్టు నటరాజ మూర్తి తెలియచేసారు.

## ISAME ఫోరమ్ ఆధ్వర్యంలో డయాబిటిక్ రన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ISAME ఫోరమ్ ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం రామకృష్ణ బీచ్ లో 14 దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు డయాబిటిక్ రన్ నిర్వహించడమైనది. అంతర్జాతీయ లయన్స్ అధ్యక్షులు బ్రెయిన్ షీహన్ ప్రారంభించిన ఈ రన్ ముఖ్య ఉద్దేశం ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 463 మిలియన్ ప్రజలు డయాబిటిక్ కు గురి అవుతున్నారని 374 మిలియన్ రోగులు ప్రమాద స్థాయిలో ఉన్నారని 4.2 మిలియన్ మంది దేని మూలంగా మరణిస్తున్నారని తెలియజేయడం జరిగింది. ఈ క్రమంలో భారత్ చైనా తరువాత 77 మిలియన్ రోగులతో రెండవ స్థానంలోను తరువాతి స్థానంలో అమెరికా ఉన్నట్లు తెలిపారు.

తదనంతరం రాడిసన్ హోటల్ లో జరిగిన ప్రతినిధుల సమావేశంలో 3rd వైస్ ప్రెసిడెంట్ A.P సింగ్ మాట్లాడుతూ లయన్స్ సభ్యులు వారి క్లబ్ లు మరియు వారి పరిసర ప్రజానీకానికి అందించే సేవలలో నాణ్యత, నవీనత ఆవశ్యకత గురించి మాట్లాడడం జరిగింది. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు దేవదత్ పట్నాయక్ మాట్లాడుతూ ప్రేమ, సంపద, జ్ఞానం వంటివి పరస్పరం పంచుకున్నప్పుడే వసుదైక కుటుంబం ఏర్పడుతుంది తప్ప నా వద్దే ఉండాలి అనుకున్నప్పుడు యుద్ధాలే వస్తాయని ప్రధానంగా చెప్పడంతో పాటు క్షీరసాగర మధనం ఆంతర్యం ప్రస్తుత పరిస్థితులలో దాని ఆవశ్యకత వివరించడం జరిగింది. మధ్యాహ్నం జరిగిన సెమినర్స్ లో పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఫాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ సంగీత జాటియా మాట్లాడుతూ భారతదేశంలో లైన్స్ ద్వారా 140 స్కూల్స్ మరియు 30 బ్లడ్ బ్యాంకులు నిర్వహిస్తున్నారని ఈ సంవత్సరం ఫ్యాన్ ఇండియా ప్రోగ్రాం కింద ఈవెస్ట్ (E Waste కమ్యూనిటీ ఎడ్యుకేషన్ క్యాంపెయిన్ అన్నది ప్రధానంగా జనవరి 13 నుండి ఫిబ్రవరి 13 వరకు భారతదేశంలో ఉన్న 77 లైన్స్ జిల్లాలో గల 2500 లైన్స్ క్లబ్లు ఈ వేస్ట్ సేకరించి దానిమీద అవగాహన కలిగించాలని తెలియజేయడం జరిగింది. మనం వాడకుండా లేదా నిరుపయోగంగా పడవేసిన ఐఫోన్ టీవీ ఫ్రిజ్ పంపి వాటితో కార్బన్డయాక్సైడ్ మరియు లెడ్ బయటికి విడుదలకు ఇవ్వడం వల్ల వాటిని సేకరిస్తున్న పిల్లలు లేదా తద్వారా ఉద్భవించే వాయువుల వల్ల 18- 20 సంవత్సరాలకే చాలామంది మరణిస్తున్నారని తెలియజేయడం జరిగింది ఈ వేస్ట్ తో అమెరికా చైనా తర్వాత భారతదేశం అగ్రస్థానంగా ఉందని ఈ సంవత్సరం పాన్ ఇండియా ప్రోగ్రాం కింద జనవరి 13 నుండి ఫిబ్రవరి 13 వరకు వాడని లేదా నిరుపయోగంగా ఉన్న ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలు ఒక లక్ష పరికరాలను సేకరించాలని దీనికి హిందుస్థాన్ ఈ వెస్ట్ వారు లైన్స్ క్లబ్ వారికి సహకరిస్తున్నారని అలాగే నాలెడ్జ్ పార్ట్నర్ గా ప్రైమెస్, ఎడ్యుకేషన్ పార్టనర్గా నిస్సా కంపెనీ భాగస్వామ్యం కావడం జరిగిందని తెలియజేసారు. సాయంత్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ అధ్యక్షులు ప్రారంభించి తదనంతరం అనేక కార్యక్రమాలు నిర్వహించడంతో ఇస్సామీ ఫారం రెండవ రోజు కార్యక్రమం ముగిసింది . రేపు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు రాడిసన్ బ్లూ హోటల్లో మూడవ రోజు సమావేశాలు, సెమినార్స్ నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు కాన్ఫరెన్స్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ రాజు గారు అట్లాగే చైర్మన్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంశీధర్ బాబు తెలియజేయడం జరిగింది.

## మా గెలుపు... లేదా ప్రపంచ నాశనం



మాస్కో: ప్రపంచ దేశాలు ఆందోళనకు గురయ్యేలా రష్యా అధ్యక్షుడు పుతిన్ సలహాదారుడు అలెగ్జాండర్ డుగిన్ తాజాగా సంచలన ప్రకటన చేశారు. ఉక్రెయిన్‌పై సాగిస్తున్న యుద్ధంలో మాస్కో విజయం సాధించడం ద్వారా లేదంటే ప్రపంచ నాశనం ద్వారానే ఆ పోరుకు ముగింపు లభిస్తుందన్న ఆయన వ్యాఖ్యలు ప్రకంపనలు సృష్టించేవిలా ఉన్నాయి. అవి పుతిన్ ఆలోచనాధోరణిని బయటపెడుతోందని భావిస్తున్నారు. "ప్రస్తుత యుద్ధం ఏక ధ్రువ ప్రపంచానికి వ్యతిరేకంగా.. బహుళ ధ్రువ ప్రపంచం దిశగా సాగుతోంది. ఇది రష్యా, ఉక్రెయిన్, ఐరోపాల కోసం కాదు. ఇది పశ్చిమ దేశాలు లేదా మిగిలిన దేశాలకు వ్యతిరేకం కాదు. ఆధిపత్యానికి వ్యతిరేకమైన మానవత్వం" అని ఓ హిందీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో డుగిన్ పేర్కొన్నారు. యుద్ధం తాలూకు ఫలితమేమిటన్న ప్రశ్నకు డుగిన్ స్పందిస్తూ.. "ఇక్కడ రెండు అవకాశాలున్నాయి. మొదటిది..మేం విజయం సాధిస్తే యుద్ధం ఆగిపోతుంది. అది అంతసులువు కాదు. రెండోది.. ప్రపంచ నాశనంతో ఈ పోరుకు ముగింపు అవకాశం ఉంది. మేమైనా గెలవాలి..లేదా ప్రపంచం నాశనం కావాలి" అని ఆయన స్పష్టం చేశారు.









VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999.